

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 170 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 20 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

## స్కూళ్ల సెలవుల్లో మార్పులు

### 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

**అమరావతి, ఆగస్టు19(సమయజ్యోతి:**

స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.



# హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర



-తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

-పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం

-భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి

-2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ : సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు19(సమయజ్యోతి:**

దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

### సీబీఐకి అప్పగించాలని ఆలోచన



**హైదరాబాద్, ఆగస్టు19 (సమయజ్యోతి:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే.

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

### వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి

### అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబరు19 (సమయజ్యోతి):**

నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు.




## .ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు – హరీశ్‌రావు

**హైదరాబాద్,ఆగస్టు19(సమయజ్యోతి):**

కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ - మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం.




## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

### 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు

### - కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్టు19 (సమయజ్యోతి):**

వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్.

# సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు

### మావోయిస్టు నేత జగన్ కీలక ప్రకటన బహిరంగ ప్రకటనకు ఖండన

**హైదరాబాద్,సెప్టెంబరు19(సమయజ్యోతి):**

కామ్రేడ్ సోను పద్ధతిపై అధికారిక ప్రతినిధి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. సోను అనుసరించిన పద్ధతి అర్థం కావటం లేదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఉద్యమాన్ని విడిచిపెట్టాలని భావిస్తే పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని చెప్పారు. తన అభిప్రాయాన్ని పార్టీ విభాగాలకు పంపించి ఉంటే జవాబులు దొరికేవి అన్నారు. అది చేయకుండా, ఈ విధంగా బహిరంగంగా ప్రకటిస్తే పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుతుందని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టమే తప్ప ఉపయోగపడదని పార్టీ తేల్చి చెప్పింది. "దేశంలోని ఏ పార్టీ అయినా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని చూస్తారా." అని జగన్ ప్రశ్నించారు.

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

### ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ, ఆగస్టు19(సమయజ్యోతి):**



ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు.

# మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు19(సమయజ్యోతి:**



పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందుజాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. వారం వ్యవధిలో బాంబే హైకోర్టుకు బెదిరింపులు రావడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

మొదటిపేజీ తరువాయి

# హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర

సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు

మొదటిపేజీ తరువాయి

అటువంటిది, రహస్య పార్టీ, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన యుద్ధ చర్యలు అమలు అవుతున్న వేళ మంచిగా ఆలోచించేవారు ఇలా చేయరని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలోపై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, అనవసరంగా నష్టపోవాలని ఎవరూ అనుకోవడం లేదని పార్టీ తెలిపింది. అయితే, ఈ సమస్యకు పరిష్కారం బహిరంగ ప్రకటనలతో అయ్యేది కాదని, భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు సహజంగానే జరుగుతాయని అర్థం చేసుకోవాలని సూచించింది. కామ్రేడ్ సోను ప్రకటన పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని, దీనితో గందరగోళ పడాల్సిన అవసరం లేదని అధికార ప్రతినిధి తేల్చిచెప్పారు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యం అన్నారు. ఫాసిస్ట్ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలి అని పార్టీ తన శ్రేణులకు, విప్లవ అభిమానులకు పిలుపునిచ్చింది. కాగా.. గత కొన్నేళ్లుగా దేశంలోని మావోయిస్టు విప్లవోద్యమ శిబిరాన్ని కకావికలం చేస్తున్నాయి. ఇప్పుడు ఆ శిబిరమే చీలిపోయిందన్న వాదన బలంగా వినిపించే ఘటన చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు మావోయిస్ట్ పార్టీని 2026 మార్చి నాటికి సమూలంగా నిర్మూలిస్తామని బహిరంగంగా ప్రకటిస్తోంది. ఆ దిశగానే నిర్మూలన చర్యలు తీవ్రతరం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ కేంద్ర కమిటీ కీలక నాయకుడు 'సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నట్లు' ప్రకటించడం విప్లవ శిబిరంలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. ఈ ప్రకటనపై మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి 'జగన్' తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అది పార్టీ నిర్ణయం కాదని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టం కలిగిస్తుందని ఒక ప్రత్యేక పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నాయకత్వంపై యుద్ధ దాడులు తీవ్రంగా కొనసాగుతున్న ఈ క్లిష్ట సమయంలో వచ్చిన ఈ తాజా ప్రకటన పార్టీలో అంతర్గత విబేధాలు, ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు చాలా ఏళ్ల నుంచి పథకాలు రచిస్తోంది. 'కగార' అనే పేరుతో భారీ స్థాయి యుద్ధ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల లక్ష్యం కేవలం క్యాడర్ మాత్రమే కాదు, నాయకత్వాన్ని, సహకరించే ప్రజలను కూడా నిర్మూలించడమేనని మావోయిస్టులు ఆరోపిస్తోంది. ఈ ఆపరేషన్ ఫలితంగా మావోయిస్టు పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. మే 21న జరిగిన దాడిలో ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ చనిపోయారు. అంతేకాకుండా, జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజరల్ రవి, మోడెం బాలకృష్ణ, పరేవశ సోరెన్ కూడా మృతి చెందారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ వంటివారు కూడా కన్నుమూశారు. ఈ భయంకరమైన దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొంతమంది రాష్ట్ర కమిటీ సభ్యులు, కింది స్థాయి కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితోనే సరెండర్ అయ్యారని ప్రస్తుతం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు జగన్. విప్లవ శిబిరంపై జరుగుతున్న యుద్ధ చర్యలను ఆపాలని దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, సంఘాలు, ప్రముఖులు విజ్ఞప్తులు చేశారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనూ 'కగార' యుద్ధ కాండను నిలుపుదల చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. 2025 మార్చిలో కొంతమంది ప్రజాస్వామిక మేధావులు 'పీస్ డైలాగ్ కమిటీ'గా ఏర్పడి, ప్రభుత్వానికి, మావోయిస్ట్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదన చేశారు. దీనికి జవాబుగా కేంద్ర కమిటీ స్పందిస్తూ కూంబింగ్‌లు, హత్యాకాండను ఆపాలని, కొత్త క్యాంపుల నిర్మాణం నిలుపుదల చేసి శాంతియుత వాతావరణంలోనే చర్చలు జరపాలని స్పష్టంగా ప్రకటించింది. అని లేఖలో పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌లను పట్టించుకోకుండా, ఎటువంటి సడలింపులూ లేకుండా యుద్ధ చర్యలను కొనసాగిస్తూనే ఉంది. బీజేపీ నాయకులు అయితే, తాము మావోయిస్టులతో చర్చించేది లేదని, ఆయుధాలు విడిచిపెట్టి సరెండర్ కావాలని పదే పదే ప్రకటిస్తున్నారని జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఫాసిస్ట్ భావజాలంతో, రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగించి తీరుతామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తోందని ఆరోపించారు. ఈ ప్రతికూల వాతావరణంలోనే, కీలకమైన అంతర్గత సంక్షోభం తెరపైకి వచ్చింది. కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ సోను, సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ప్రకటిస్తూ, తమ అభిప్రాయాలను తెలుసుకోవడానికి నెల రోజులు సమయం ఇవ్వాలని కోరారు. సుదీర్ఘంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఇమెయిల్ అడ్రస్‌కు పంపాలని ఆయన కోరారు. ఇది సరైన పద్ధతి కాదని అని లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు జగన్. ఒక సీనియర్ నాయకుడు, అదీ తీవ్ర దమనకాండ జరుగుతున్న సమయంలో, ఇంటర్నెట్ మాధ్యమంగా పార్టీ మౌలిక సిద్ధాంతమైన సాయుధ పోరాట విరమణ గురించి బహిరంగంగా ప్రకటించడం ఈ మొత్తం వ్యవహారంలో ప్రత్యేకతను సంతరించుకుంది. దీంతో పార్టీ శ్రేణులలో తలెత్తిన గందరగోళాన్ని తగ్గించడానికి జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

**ముంబై,సెప్టెంబర్19(సమయజ్యోతి:** ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# దేశంలో నీటి యాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(సమయజ్యోతి:** వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు19(సమయజ్యోతి:** జైలులో ఉన్న కశ్మీర్ వేర్పాటువాద నేత, జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రండ్ చీఫ్ యాసిన్ మాలిక్ సంచలన విషయం వెల్లడించారు. 26/11 ముంబై దాడుల ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్‌ను 2006లో పాకిస్థాన్‌లో తాను కలుసుకున్నందుకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తనకు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. గత ఆగస్టు 25న ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో యాసిన్ మాలిక్ ఈ విషయం తెలిపారు. ఈ అఫిడవిడ్ ప్రతిని బీజేపీ నేత అమిత్ మాలవీయ షేర్ చేశారు. పాకిస్థాన్ నుంచి తాను న్యూఢిల్లీకి తిరిగిరాగానే డీబ్రీఫింగ్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా ఐబీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి తనను న్యూఢిల్లీలోని ఓ హోటల్‌లో కలిశారని, ప్రధానిని కలిసి ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా తనను కోరారని యాసిన్ మాలిక్ తెలిపారు. అదే రోజు సాయంత్రం తాను మన్మోహన్ సింగ్‌ను కలిసినట్టు చెప్పారు. అప్పుడు జాతీయ భద్రతా సలహాదారు ఎన్‌కె నారాయణ్ కూడా అక్కడే ఉన్నారని అన్నారు. హాఫీజ్ సయీద్‌తో సమావేశం వివరాలను చెప్పినప్పుడు తన ప్రయత్నాలు, అంకితభావాన్ని వారు ప్రశంసించారని చెప్పారు. ఐడీ స్పెషల్ డైరెక్టర్ వీకే జోషి విజ్ఞప్తితోనే తాను హాఫీజ్‌ను, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలిసానని, అయితే ఆ తర్వాత దురదృష్టవశాత్తూ తాను పాల్గొన్న సమావేశాన్ని వేరే కోణంలోంచి చిత్రీకరించారని మాలిక్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లో 2006 జరిగిన సమావేశానికి వెళ్లడం తాను వ్యక్తిగత చొరవతో తీసుకున్నదని కాదని, పాకిస్థాన్‌తో 'అనధికారిక' శాంతి ప్రక్రియలో భాగంగానే భారత ఇంటెలిజెన్స్ అధికారుల విజ్ఞప్తి మేరకే జరిగిందని యాసిన్ మాలిక్ వెల్లడించారు. పాక్ ప్రధానితో సహా ఫహీజ్ సయీద్, ఇతర పాక్ మిలిటెంట్ లీడర్లను కలుసుకోవడం వల్ల కశ్మీర్ అంశంపై శాంతి ప్రక్రియకు ప్రధాని మన్మోహన్‌కు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐడీ ప్రత్యేక డైరెక్టర్ వీకే జోషి తనను ఢిల్లీలో కలిసి కోరినట్టు తెలిపారు. అందుకు అంగీకరించిన తాను సయీద్, ఇతర నేతలను పాకిస్థాన్‌లో జరిగిన యునైటెడ్ జిహాద్ కౌన్సిల్ సమావేశంలో కలుసున్నానని వెల్లడించారు. ఇది బహిరంగంగానే జరిగిదని, సమావేశం వివరాలను కూడా తాను భారత అగ్రనాయకత్వానికి తెలియజేశానని చెప్పారు. తనపై బనాయించిన కసులో 2006 సమావేశాన్ని ఎంతమాత్రం పరిగణనలోకి తీసుకోరాదని యాసిన్ మాలిక్ పేర్కొన్నారు. ఇది తనను వ ం చి ం చ´ డ´ ఎ ే ౦ అవుతుందన్నారు. తనను శాంతి, సామరస్యానికి పాటుపడిన వ్యక్తిగానే చూడాలన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా పాక్ సమవేశం జరిగిన 13 ఏళ్ల తర్వాత, అది కూడా 370వ అధికరణ, 35ఎ అధికరణ రద్దుకు ముందు తనపై కేసు బనాయించి, తనపై టెర్రరిస్టు ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టెర్రర్ ఫండింగ్ కేసులో 2017లో యాసిన్ మాలిక్‌కు జీవిత ఖైదు విధించారు. అయితే శిక్షను మరింత పెంచి మరణశిక్ష విధించాలని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఢిల్లీ హైకోర్టును ఇటీవల కోరింది. దీనిపై నవంబర్ 10వ తేదీలోగా జవాబివ్వాలని యాసిన్ మాలిక్‌ను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో యాసిన్ మాలిక్ తాజా అఫిడవిట్‌ను దాఖలు చేశారు. 2022లో విచారణ కోర్టు యాసిన్ మాలిక్‌ను టెర్రర్ ఫండింగ్ కేసులో దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ ఖైదు విధించింది. మరణశిక్ష విధించేందుకు అర్హమైన అరుదైన కేసుగా ఈ కేసును భావించడం లేదని స్పష్టం చేసింది. కశ్మీర్‌లో అశాంతిని సృష్టించేందుకు పాకిస్థాన్ బేస్డ్ గ్రూపులతో యాసిన్ మాలిక్, హాఫీజ్ సయీద్, సైయద్ సలాహుద్దీన్, షబీర్ షా కుట్ర పన్నినట్టు ఎన్ఐఏ ఆరోపణగా ఉంది. కాగా, జేకేఎల్ఎఫ్‌పై నిషేధాన్ని 'ఉప' ట్రిబ్యునల్ ఇటీవల మరో ఐదేళ్లపాటు పొడిగించింది.



# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

## : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో నిరంతరం సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, రాధాబాయి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# వచ్చేవి పండుగలు మరి..

## ఊరంతా ముస్తాబు అవుతున్నది!

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

దసరా వేడుకలతో పాటు శ్రీ శివ కేశవుల రథోత్సవాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఊరంతా ముస్తాబవుతుంది. గ్రామ పంచాయతీ కార్యానిర్వహణ అధికారి రమేష్ ఆధ్వర్యంలో గ్రామాన్ని ముస్తాబు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అంతర్గత రహదారులతోపాటు పెద్ద చెరువు బతుకమ్మ ఘాట్ వరకు పిచ్చి మొక్కల తొలగింపు, గుంతల పూడ్చివేత, విద్యుత్ దీపాల పునరుద్ధీకరణ, విద్యుత్ దీపాల అలంకరణ పనులు చేపట్టి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. దీంతో ఊరంతా.. పండగ వాతావరణానికి సన్నద్ధం అవుతున్నది.





# కలెక్టర్ సారూ చదువు చెప్పారు చూడు..

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

పాఠశాలలోని విద్యార్థులకు ప్రతినిత్యం చదవడం, రాయడం సాధన చేయించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గది, అటల్ టింకరింగ్, తదితర ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు. మెరుగైన రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.



# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామంలో గురువారము బి.ఆర్.ఎస్ నాయకులు, బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గడచంద అనిల్, లింబారెడ్డి, గడచంద ప్రదీప్, ఎంబరి నగేష్, లిఫ్ట్ చేర్మెన్ గడ్డం గంగారెడ్డి, గుండేటి అచ్చలు, మోహన్ రెడ్డి, జక్క నర్సారెడ్డి, జక్క పెద్దనాడ్పి నర్సారెడ్డి, కత్తి భోజన్న పాల్గొన్నారు.



# శ్రద్ధాసక్తులతో చదివి, ఉన్నతంగా ఎదగాలి

## : డిఐఈఓ రవికుమార్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

విద్యార్థులు శ్రద్ధాశక్తులతో విద్యాభ్యాసం చేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ పేర్కొన్నారు. బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ రజీవుద్దిన్ అస్లాం ఆధ్వర్యంలో జరిగిన ప్రెషర్స్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రుల కలలు సకారం చేయాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నయ్య, బుద్ధి రాజ్, శ్రీనివాస్, నరసయ్య భాస్కర్ విట్టల్ ప్రవీణ్ గౌడ్, రామకృష్ణ అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఉల్లాస్ పై గ్రామస్థాయిలో శిక్షణా

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలోని 11 గ్రామాల్లో గురువారము హెచ్ఎంలు, విఏవోలు, ఒక్కో గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో 30 మంది నిరక్షరాస్య మహిళలకు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన నిర్వహించనున్నట్లు ఎంఈఓ బట్టు రాజేశ్వర్ పేర్కొన్నారు. నిరక్షరాస్య మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమం అన్నారు. మండలంలో 2563 మంది నిరక్షరాస్యులను గుర్తించామని, పదిమందికి ఒకరు చొప్పున వాలంటరు ద్వారా విద్యాభ్యాసం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ నవీన్ కుమార్,విఏవోలు తదితరులు పాల్గొన్నారు.



# యశోద ఆసుపత్రుల్లో మెదడుకు రోబోటిక్ సర్జరీ

## : న్యూరో సర్జన్ బి.జే రాజేష్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 19

హైదరాబాద్ యశోద ఆసుపత్రులలో మెదడుకు రోబోటిక్ సర్జరీ సైతం చేస్తున్నామని న్యూరో సర్జన్ డాక్టర్ బి.జే రాజేష్ అన్నారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో న్యూరో సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి యశోద హాస్పిటల్ లో క్రిటికల్ బ్రెయిన్ , వెన్నుముక సంబంధించిన సర్జరీలు చేస్తున్నామన్నారు. నిర్మల్ ప్రాంతానికి చెందిన మహిళ మెదడులో ఉన్న కంతి కి ఆపరేషన్ నిర్వహించామన్నారు. అలాగే శ్రీనివాస్ అనే వ్యక్తికి వెన్నుముక ఆపరేషన్ నిర్వహించగా.. వీరిద్దరూ ప్రస్తుతం పూర్తిగా కోల్కొని ,మామూలు స్థితికి చేరుకున్నారని పేర్కొన్నారు. యశోదలో ఎన్నో సంవత్సరాలు అనుభవం కలిగిన న్యూరో సర్జన్స్ ఉన్నారని చెప్పారు. రోబోటిక్ టెక్నాలజీ ఉపయోగించి శాస్త్ర చికిత్సలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల మెదడుకు తీవ్రమైన గాయాలు ఏర్పడిన సందర్భాల్లో రక్తస్రావాన్ని నిలిపివేయడం, మెదడు ఒత్తిడిని తగ్గించడం లాంటి ఎమర్జెన్సీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి సిబ్బంది, చికిత్స పొందిన పేషెంట్లు, తదితరులు పాల్గొన్నారు.




# దసరాకు ఊరు వెళ్తున్నారా .. జాగ్రత్తలు పాటించాలి మరి!

## : పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

దసర పండుగ సెలవులకు వెళ్లే వారు నిబంధనలు తూ.చ తప్పక పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం వేళ రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు పూల మొక్కలు, హర్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారి పై " నిఘా" పెట్టండి. రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటికి వచ్చేలా ప్రణాళిక వేసుకొండి. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. ఇంట్లొ కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమాచారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలనీ చెప్పండి. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంటిలో ఉంచకపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిది.కాలనీల వారిగా " గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి.పోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోగలరు. మీరు బయటకు వెళ్తున్న సంగతి వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు. ప్రయాణం పూర్తయ్యక, ఇంటికి వచ్చిన తరువాత మాత్రమే ఫోటోలు, సమాచారం షేర్ చేసుకోండి. విధ్యుత్, గ్యాస్ లైన్, ఫ్రిజ్ వాటిని సరిగ్గా ఆఫ్ చేయండి. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునే వారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం

## సంపాదకీయం

# అప్పుల నుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ది పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్దిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఏముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం

## -ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

## -మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క

హైదరాబాద్,సెప్టెంబరు19 (సమయజ్యోతి:




ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఊ÷ఔ-ఐషశి సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటు-ంబం, సమాజం సంతోషంగా ఉంటు-ందని అన్నారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు

# గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

## తెలంగాణ, కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం

హైదరాబాద్, సెప్టెంబరు19 (సమయజ్యోతి:

భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్-తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆయన కలుకున్నారు. ఈ సమావేశంలో, తెలంగాణ-కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు. ప్రయోగశాలలు %-% ఔషధ సహకారాన్ని పెంపొందించడానికి కజకిస్తాన్‌లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియంట్స్ (%ూ్రా×%) తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంపై చర్చలు జరిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా గుర్తించడం, అపోలో హాస్పిటల్స్, %ఖ×మీా% హాస్పిటల్స్, నెఫ్రోప్లస్ ప్రతినిధులతో రాయబారి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు. వైద్య విద్య, చికిత్స, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలలో భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లడంలో కజకిస్తాన్ ఆసక్తిగా ఉందని తెలిపారు. ప్రాజెక్ట్స్ ద్వారా %దీు=% గ్రీన్స్‌ను కూడా సందర్శించారు. అక్కడ స్థిరమైన లగ్జరీ గృహాల అభివృద్ధితో ఆయన బాగా ఆకట్టుకున్నారు. కజకిస్తాన్‌లో ఇటువంటి నమూనాలను ప్రతిబింబించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. దేశంలో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా, చార్మినార్, మక్కా మసీదు, చౌమొహల్లా ప్యాలెస్‌తో సహా హైదరాబాద్‌లోని అనేక ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లను ఆయన సందర్శించారు, తెలంగాణ గొప్ప వారసత్వం, సంప్రదాయాలను ఎంతగానో ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఒక ప్రత్యేక సందర్భం ఏమిటంటే, భారతదేశంలోని కజకిస్తాన్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్, హైదరాబాద్‌లోని కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌లను %+వీ=% హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఘనంగా సత్కరించింది. తన పర్యటనను ముగించిన ఆయన, హైదరాబాద్‌లో తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ఆయన తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుదిరిన ఒప్పందాలు విజయవంతమైన ఫలితాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. బహుళ రంగాలలో తెలంగాణతో సహకారాన్ని పెంపొందించడంలో కజకిస్తాన్ బలమైన ఆసక్తిని పునరుద్ఘాటించారు. ఈ సంబంధాలను మరింత ఏకీకృతం చేయడానికి, విస్తరించడానికి త్వరలో హైదరాబాద్‌కు తిరిగి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఆత్మకూర్ జూరాల కొత్తపల్లి కృష్ణా నదిపై నిర్మించనున్న బ్రిడ్జి పనులను అడ్డుకోవద్దు.

## మార్కెట్ చైర్మన్ ఎం.డి రహమతుల్లా.

సమయజ్యోతి న్యూస్ వనపర్తి జిల్లా

ఆత్మకూరు జూరాల కొత్తపల్లి మీదుగా నిర్మిస్తున్న బ్రిడ్జిని పనులను అడ్డుకోవద్దని మార్కెట్ చైర్మన్ ఎండి రహమతుల్లా అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి పనులు చేపట్టాలని ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఉద్యమం. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా.ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిధిలోని జూరాల గ్రామం వద్ద పుష్కర ఘాట్ నుంచి ధరూరు మండలంలోని కొత్తపల్లి గ్రామం మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలంటే జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, డాక్టర్ వాకిటి శ్రీహరి ఎంతో ప్రయాసపడి జూరాల గ్రామం నుండి కొత్తపల్లి మీదుగా హై లెవెల్ బ్రిడ్జిని మంజూరు చేయించారని ఇందుకు గాను రూపాయలు 123 కోట్ల నిధులను కూడా మంజూరు చేశారని అన్నారు. పూర్వం రాజుల కాలంలో గద్వాల ఆత్మకూరు సంస్థానాలను 10 కిలోమీటర్ల వ్యవధిలోనే ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామం వద్ద అలాగే కొత్తపల్లి మీదుగా రాకపోకలు కొనసాగేవని గుర్తు చేశారు. ఎన్నో ఏళు ్గా ఎదురు చూస్తున్న బ్రిడ్జి నిర్మాణం ప్రారంభం అవుతున్న వేళ కావాలని కొంతమంది కుట్రపూరితంగా వ్యవహరిస్తూ లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. 1975 వ సంవత్సరంలోనే ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు ఆనాటి ముఖ్యమంత్రి భూమి పూజ కూడా చేశారని కొన్ని అనివార్య కారణాలవల్ల పనులు జరగలేదని గుర్తు చేశారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఆత్మకూరు సంస్థానం ఒకప్పుడు వెలిగిపోయిందని ప్రస్తుతం ఒక కుగ్ గ్రామంగా మిగిలిపోయిందని ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడితే ఆత్మకూరుకు కొత్తపల్లి కి పూర్వ వైభవం రావడంతో పాటు ప్రజలకు గద్వాల మంత్రాలయం తదితర ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు ఎంతో సమయం ఆదా అవడంతో పాటు వ్యాపార పరంగా చాలా అభివృద్ధి జరిగే అవకాశం ఉందని అన్నారు. సిద్ధం సిద్ధం



బ్రిడ్జి నిర్మాణం కోసం దేనికైనా సిద్ధమంటూ ప్లేకార్డులను ప్రదర్శిస్తూ కలెక్టరేట్ ముందర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీల నాయకులు.ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా,మరియు బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు తమ్మలి విజయ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హాసిమ్ గద్వాల కొత్తపల్లి మాజీ సర్పంచ్ అశోక్,సింగిల్ విండో చైర్మన్ మాజీ మహేశ్వర్ రెడ్డి,రేకులపల్లి హనుమంత్ రెడ్డి, గుంటుపల్లి మాజీ సర్పంచ్ మన్నెం స్వామి, చనిగొనిపల్లి సురేష్ యువ నాయకుడు రవి సుంకన్న,శ్రీరామ్ రెడ్డి, తెలుగు అంజి,పరశా మనోహర్ శంకర్ రాజు, ముదిరాజు రాము , పరుష విజయ్, మహేష్, శివ, గుంటిపల్లి రేకులపల్లి చనిగొనిపల్లి కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి : క్రిస్టియన్ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 19**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల పరిధి నందిమల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ కోఆప్షన్ సభ్యులు మైన కుమారుడు వివాహం ఇటీవల జరిగింది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీరి వెంట బి. ఆర్. ఎస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఎం. రవి కుమార్ యాదవ్, బి. ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూషణం గౌడ్, నందిమల్ల గ్రామ అధ్యక్షుడు ఖాసీం, ఆంజి, రవి ముదిరాజ్, మంగళి నాగరాజు, మణివర్ధన్ రెడ్డి, గోపన్ పేట మాజీ సర్పంచ్ ఆంజి యాదవ్, అనిల్ కుమార్, రాము ముదిరాజ్, మాజీ కోప్షన్ సభ్యులు మైన్, తోకలి రమేష్, జింక రవి, సోషల్ మీడియా ఇన్చార్జి శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో మాక్ పోలింగ్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించి, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రవి, పాషా, శైలజ పాల్గొన్నారు.




# నూతన స్వయం సహాయక సంఘాలలో చేరే మహిళలకు ప్రభుత్వ పథకాలలో లబ్ధి చేకూరుతుంది. క్లస్టర్ సీసీ నాందేవ్.

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 19**

**బజార్ హత్నూర్**



స్వయం సహాయక సంఘాలలో చేరే నూతన మహిళలకు ప్రభుత్వం అందించే ప్రతి పథకానికి అర్హులు అవుతారని మహిళలని కోరారు. శుక్రవారం ఉట్నూర్ మండల మహిళా మహాశక్తి మండల సమైక్య పరిధిలోని మర్కుగూడ గ్రామంలో సంతోషిమాత గ్రామ సంఘం ఓబీలు కార్యనిర్వహక సభ్యులతో గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. సీసీ నాందేవ్ మాట్లాడుతూ. సంఘాలలో సభ్యత్వం తీసుకోవడం వల్ల మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను లబ్ధి పొందడానికి అర్హత ఉంటుందని మహిళలని కోరారు. ప్రభుత్వమును తన సంఘాన్ని ఏర్పాటు కోసం ఇది మంచి అవకాశం ఇచ్చిందని. గ్రామంలో ఉన్న 14 సంవత్సరాలు పైబడి 18 సంవత్సరాలు నువ్వు ఉన్న కిషోర్ బాలికలతో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధ మహిళలతో పెన్షన్ పొందుతున్న వికలాంగులు వికలాంగుల సంఘాలు అతని సంఘం లో చేరకుండా బయట ఉన్న మహిళలు తో. రాష్ట్ర ప్రభుత్వం నూతన సమయం ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో. కొత్త సంఘాలకు ఏర్పాటు కోసం మీ గ్రామ సంఘం పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గ్రామ సంఘ ఓబిళ్ళకు కోరారు. గ్రామంలో అర్హత ఉన్న పై సంఘాలలో ప్రతి ఒక్కరికి స్వయం సహాయక సంఘాలలో చర్చి బాధ్యత గ్రామ సంఘాల ఓబీలు కార్యనిర్వాక సభ్యులు వివోఏలపై ఉందని గుర్తు చేశారు. బ్యాంకు లింకేజ్ స్త్రీ నిధి ఎస్ వి వి పి సిఐఎఫ్ పి ఎం ఈ జి పి పి ఎమ్ ఎఫ్ తదితరి పథకాలతో లబ్ధి పొంది ఆర్థికంగా మహిళలు వ్యాపార రంగాలలో రాణించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం జె జె బి వై పి ఎం ఎస్ పి వై రుణబీమా ప్రమాద బీమా వ్యక్తిగత ప్రమాద బీమా పోస్ట్ ఆఫీస్ అమలవుతున్న బీమా పథకాల పైన గ్రామ సంఘంలో మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి సంఘానికి మంచి సూత్రాలు తెలవాలని పంచ సూత్రాలు స్వయం సహాయక సంఘానికి ఒక గుండె లాంటివి అని ప్రతి సంఘంలో ప్రతి నెల సమావేశం రోజు కచ్చితంగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలి పొదుపు చేయాలి అప్పు వసూలు చేయాలి తిరిగి అప్పులు చెల్లించాలి సమావేశంలోనే పుస్తక నిర్వహించాలని అప్పుడే ఆ సంఘం పంచ సూత్రాలు పాటించినట్లు అవుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల పైన ప్రతి గ్రామ సంఘం సమావేశంలో స్వయం శాఖ సమావేశంలో ఏజెండా పెట్టుకొని అందరి సంఘ సభ్యులకు పథకాపై అవగాహన కల్పించాలని కోరారు. 14 సంవత్సరాలు 15 సంవత్సరాలు పై ఉన్న ఉండి చదువులో డ్రాప్ అయిన వాళ్ళు మధ్యలో చదువు మానేసిన వాళ్ళు కూడా ఊపిరి స్కూల్ తాజ్ ద్వారా ఫీజు కట్టించి వారికి ఉన్నత విద్యకు పంపించడం జరుగుతుందని కోరారు. ఈ గ్రామ సంఘ సమావేశంలో గ్రామ సంఘాల ఓబీలు కార్యనిర్వాక సభ్యులు సీసీ నాందేవ్ వివో ఏ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మహిళల ఆరోగ్యం కోసం స్వస్త్ నారీ, పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఆయన స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం అమలు పై వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ పరిధిలో స్వస్త్ నారీ సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్యులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. హెల్త్ క్యాంపుకు స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో 99 క్యాంపులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏఎన్సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని, మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ జాదవ్ గణేష్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 19 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా మాధ్యమిక విద్య అధికారి డీ ఐ ఈ ఓ జాదవ్ గణేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులు హాజరు సిలబస్ పూర్తి బయోమెట్రిక్ హాజరు విధానం ఆరా తీశారు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ విద్యను అందించాలని అధ్యాపకుల సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే సునిల్ కుమార్ అధ్యాపకులు ప్రదీప్ కుమార్ జ్ఞానేశ్వర్, అశోక్ భూమేష్ విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు



# తాంసి లో ఆరోగ్య ఉప కేంద్రన్ని ప్రారంభించిన ఎం. పి గోడం.నగేష్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 19 బజార్ హత్నూర్**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ బోథ్ శాసన సభ్యులు అనీల్ జాదవ్ తో కలసి తాంసి మండల కేంద్రములో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి మాతృ వందన పథకం ప్రసూతి ప్రయోజనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారుఈ సందర్భంగా తాంసి లో ఆరోగ్య ఉపకేంద్రాన్ని రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినది అని పేర్కొన్నారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డి సీ సీ బీ చైర్మెన్ అడ్డి భోజా రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు గంగాధర్ రావు, బోథ్ పాక్స్ చైర్మన్ కదం ప్రశాంత్, మాజీ రైల్వే బోర్డ్ డైరెక్టర్ జి వి రమణ, నాయకులు కనపర్తి చంద్రకాంత్, వెంకట్ స్వామి, నారాయణ, అరుణ్, సదానందం, శాంత రెడ్డి, దాసు, దేవేందర్, వామన్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక సహకార సంఘం సమావేశం పాక్స్ చైర్మెన్ మేకల వెంకన్న

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 19 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం లో పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న అధ్యక్షతన సర్వ సభ సమావేశం నిర్వహించడం జరిగింది రైతులకు అవసరమైన ఎరువుల అమ్మకాలు మరియు కొనుగోలుకు సంబందించిన వివరాలను గురించి చర్చిచడం జరిగింది ఇందులో సెక్రటరీ బి నారాయణ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ వామన్ రెడ్డి డైరెక్టర్స్ వినీల్ కుమార్, లింగన్న, రాజేంద్ర ప్రసాద్, సంతోష్, దేవురావు, షేర్ సింగ్, సత్తరం, సత్యనారాయణ, శంకర్, చంద్రబాయి, రుక్మబాయి, లు సిబ్బంది పాల్గొన్నారు,



# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి. ఎం.పీ డి. కె. అరుణమ్మ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**



రానున్న స్థానిక ఎన్నికలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి,మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ అన్నారు. శు క్రవారం పాలమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అమరచింత మండల బిజెపి పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అమరచింత పట్టణానికి చెందిన బిజెపి పార్టీ సినియర్ నాయకుడు మాజీ ఎంపీటీసి మెర్వ రాజు పార్టీకి చేసిన సేవలను గుర్తించి నారాయణ పేట జిల్లా ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించామని అన్నారు. పార్టీలో నిబద్ధతగా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తు కష్ట పడే వారిని అధిష్టానం గుర్తిస్తుందని అన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మెర్వ రాజును ఎంపీ డి. కె. అరుణమ్మ అభినందించారు. కాంగ్రెస్ పార్టీ శాసనభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు వృద్ధులకు 4500, మహిళలకు మహా లక్ష్మి పథకం కింద 2500, రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీలను అమలు చేయడంలో ఘోరం విఫలం అయ్యారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి బిజెపి జెండాను ఎగరవేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు పీఎం కిసాన్, బేటి పడావో,బేటి బచావో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సమగ్ర శిశు సంక్షేమ పథకం, జన్ ధన్ యోజన, నిర్మల్ భారత్ అభియాన్, స్వచ్ఛభారత్, జల్ జీవన్ మిషన్, పీఎం స్వానిధి, సుకన్య సమృద్ధి యోజన, స్వస్తినారి శక్తి పరివార్ వంటి సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్ళి ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, బిజెపి పార్టీ సినియర్ నాయకులు క్యామ భాస్కర్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, విజయ్ యాదవ్, మెర్వ అనిల్, జి. వాటర్ శ్రీనివాస్ యాదవ్, కుర్వ హరీష్, మల్లారెడ్డి, భీమ్ సేన్, ధర్మాపురం నందికొండ శ్రీనివాసులు, చంద్ర ఘడ్ పశువుల సురేందర్, రాకేష్ శెట్టి, వెంకట్ రావు, ఒగ్గు రామలింగం, మంగ అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పాఠశాల నెలవారి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శు క్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లు,ప్రవర్తనలో వచ్చిన మార్పులను చాంపియన్ స్టూడెంట్స్ తమ సందేశాల ద్వారా,డ్రాయింగ్స్,ఇతర ప్రదర్శనల ద్వారా వివరించారు. విద్యార్థుల సృజనాత్మకతను పరిశీలించిన కలెక్టర్ వారికి పలు ఆరోగ్య సూచనలు,సలహాలు ఇచ్చి,వాటిని నిత్య జీవితంలో పాటించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అనంతరం చాంపియన్ స్టూడెంట్స్‌కి సర్టిఫికెట్లు అందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పాఠశాల నుండి వచ్చిన స్టూడెంట్ చాంపియన్‌లు ఆరోగ్యపరంగా ఉన్న ఆరు ముఖ్య అంశాలపై విద్యార్థులు తల్లిదండ్రుల్లో వచ్చిన మార్పులను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంలో బాలికల పాఠశాల విద్యార్థులు "సోది చెబుతానమ్మ సోది" అనే రూపకతతో కోయదొర వేషధారణలో ప్రదర్శన ఇవ్వగా, పెండల్ వాడ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మాదకద్రవ్యాలు,జంక్ ఫుడ్,పోషకాహార సంబంధిత చార్ట్ ను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రతి విద్యార్థి పాటించాలని,రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని,విద్యార్థులు పాఠశాలకు వచ్చే ముందు ఇంట్లోనే టిఫిన్ చేయాలని,తినకుండా రాకూడదని,జంక్ ఫుడ్‌కి బదులుగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆర్బిఎస్కె (రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం) టీమ్ ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఉపాధ్యాయుల సహకారం అన్ని వేళల్లో కొనసాగుతుందని విద్యార్థులు తెలిపారు. కలెక్టర్ మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులు,తల్లిదండ్రులు,సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఈ విధంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా సమాజంలో మానసిక,శారీరక ఆరోగ్యంపై మార్పు రావడం జరుగుతోందని పేర్కొన్నారు.




# లాభాల వాటా ప్రకటించాలని ఏఐటియుసి జిఎం కార్యాలయం ముందు ధర్నా

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

మందమర్రి ఏరియా జీఎం కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నికర లాభాలు ప్రకటించి 35 శాంతం లాభాల వాటా ఇవ్వాలని, సొంత ఇంటి సహకారం, పెర్క్ పై ఇన్కంటాక్స్, మారు పేరు సమస్య తదితర డిమాండ్లపై సర్క్యులర్ రూపకంగా ఇవ్వాలని ధర్నా నిర్వహించి అనంతరం ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్ కు వినతి పత్రం అందించిన ఏఐటియుసి నాయకులు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్, శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్ లు మాట్లాడుతూ యాజమాన్య మొండి వైఖరి పై మండి పడుతూ యాజమాన్యం తక్షణమే వాస్తవ లాభాలు ప్రకటించి లాభాల్లో 35శాతం ఇవ్వాలని స్ట్రక్చర్ మీటింగ్లో అవగాహనకు వచ్చినటువంటి సొంతింటి సహకారం అమలుకు, పెర్క్ పై ఇన్కంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలని తదితర అంశాలపై యజమాన్యం సర్క్యులర్ రిలీజ్ చేయాలని యాజమాన్యం ఈ వారం రోజుల్లో లాభాల వాటా ప్రకటించి 35 శాతం ఇవ్వాలని అన్నారు. ప్రకటించక పోతే ఏఐటియుసి సమ్మెకు వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బస్సులు వయా మందమర్రి మార్కెట్ బస్టాండ్ కు వెయ్యాలని వినతి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

బెల్లంపల్లి నుండి మంచిర్యాల వెళ్లే బస్సులు హైదరాబాద్ వెళ్లే బస్సులు వయా మందమర్రి మార్కెట్ బస్టాండ్ వెయ్యాలని, అదేవిధంగా ఉదయం మంచిర్యాలకు ఉద్యోగరీత్యా వెళ్తున్న వారి కోసం మార్కెట్ బస్ స్టాండ్ నుండి మంచిర్యాలకు వెళ్లే బస్సు 10,15 నిమిషాలు ఆపాలని మంచిర్యాల్ డిపో మేనేజర్ సీరం జనార్దన్ కి కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, రామసాని సురేందర్, ఎండీ తౌసిఫ్, బొజ్జ గణేష్, రేగుంట కిరణ్, మేరుగు సతీష్, సాయి కిరణ్ లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



# మర్కజ్ కమిటీ కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నిక

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం మర్కజ్ కమిటీ కార్యవర్గము ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడుగా మహ్మద్ ఇఫ్తార్, ఉపాధ్యక్షుడుగా సయ్యద్ రియాజ్, కార్యదర్శిగా మహ్మద్ అక్బర్,ఉప కార్యదర్శిగా మహ్మద్ ఆరిఫ్, కోశాధికారిగా ఇమ్రాన్ ఖాన్ ఎన్నిక కాగా, వారిని ఎన్నిక నిర్వాహకులు మత పెద్దలు, సభ్యులను అభినందించారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాల ఫ్రెషర్స్ డే లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## విద్యార్థులకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

## క్రీడల్లో రాణించండి నా ఆశీర్వాదం మీపై ఉంది

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 19 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలంలోని బుగ్గరాం గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం విద్యార్థినిలు చేసిన నృత్యాలు వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకుందామని విద్యార్థులకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనిల్ అన్న 24 గంటలు అందుబాటులో ఉంటాడని ఏ సమస్య వచ్చినా అన్న దగ్గరికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రాథోడ్ సురేందర్, నెరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు




# 30 రోజులు.. 762 కి.మీ దాటిన అయ్యప్ప భక్తుల పాదయాత్ర

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి గత నెల రోజుల కిందట శబరిమలైకి ప్రారంభమైన అయ్యప్ప భక్తుల పాదయాత్ర బృందం, 762 కిలోమీటర్లు కాలినడకన మూడు రాష్ట్రాలు దాటి, గురువారము తమిళనాడు రాష్ట్రంలో ప్రవేశించింది. పాదయాత్ర బృందంలో మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, పాత్రికేయుడు రాసమడుగు వెంకటేశ్వరరావు, సడిమెల ఎల్లం తదితరులు ఉన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యాధికారులు శ్రీనివాసు, ప్రణీత ఆధ్వర్యంలో దంత, న్యూరో, గర్భసంచి సంబంధిత వైద్య నిపుణులు, 311రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చికిత్సకు మందులు పంపిణీ చేశారు. గైనకాలజిస్ట్ స్వేథర్, న్యూరో వైద్య నిపుణులు చంద్ర షేటర్, జనరల్ సర్జన్ సునేద, డెంటిస్ట్ అనిల్, వైద్యులు స్రవంతి, శ్రీనివాస్, రాకేష్, నాగరాజు, వైద్య సేవలు అందించారు.

# నూతనంగా ఎన్నుకో బడిన డిపో కమిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆదిలాబాద్

## డిపో మేనేజర్ ని కలిసి కార్మికుల సమస్యలు వివరించిన నూతన కమిటీ సభ్యులు

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

నూతనంగా ఏర్పడిన ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ సభ్యులు మరియు రీజినల్ కమిటీ సభ్యులు డిపో మేనేజర్ జి ప్రతిమా రెడ్డి ని, మరియు సీ.ఐ. ని ఆదిలాబాద్ డిపో మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అలాగే కార్మిక సమస్యల గురించి డిపో మేనేజర్ తో చర్చించగా ఆమె నా పరిధిలో ఉన్న సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ జిల్లా ప్రెసిడెంట్ మామిడిపల్లి శ్రీనివాస్,ఆదిలాబాద్ రీజినల్ కార్యదర్శి ఆబిద్ పాషా,డిపో ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్,డిపో కార్యదర్శి షేక్ నాజీమ్,డిపో కమిటీ సభ్యులు కలవడం జరిగింది.




# ప్రజలనుండి సమస్యలపై వినతులు స్వీకరించిన కంది శ్రీనివాస రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్టు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవ భవన్ లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని నలుమూలలనుండి ప్రజలు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వచ్చిన వారందరితో ప్రజాసేవాభవన్ కిక్కిరిసిపోయింది.ప్రజలు తమ సమస్యలను కంది శ్రీనివాస రెడ్డి కి వివరించి వినతి పత్రాలు అందించారు.ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని సానుకూలంగా స్పందించారు.పలు సమస్యలపై ప్రజలిచ్చిన దరఖాస్తులను మంత్రులు ప్రభుత్వ పెద్దల వద్దకు చేర్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.ప్రతీ వారం నిర్వహించే ప్రజాదర్బార్ లో ప్రజలు తమ సమస్యలు తెలియపరిచి,సద్వినియోగపర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్,మునిగెల నర్సింగ్,సామ రూపేష్ రెడ్డి,నాగర్కర్ శంకర్,అల్చెట్టి నాగన్న,ఫైజుల్లా ఖాన్,గుడిపట్టి నగేష్,కొండ గంగాధర్,బండారి సతీష్,సందానర్సింగ్,రామ్ కుమార్, లోకప్రవీణ్ రెడ్డి,మంచాల మల్లయ్య,రావుల సోమన్న యాదవ్,రమేష్ రాంరెడ్డి,మహమూద్, లత, సోనియామంథని,ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# రానున్న దుర్గా దేవి,శారద మాత నవరాత్రి ఉత్సవాలకు సిబ్బంది పూర్తి సంసిద్ధంగా ఉండాలి.

## నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

రానున్న దుర్గాదేవి,శారదా దేవి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు.శుక్రవారం రోజు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఆదిలాబాద్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి సహకరించిన ప్రజలకు,కృషిచేసిన ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది అధికారికి అభినందనలు తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబించనున్నట్లు అందులో భాగంగానే కల్తీకల్లు,ఓపెన్ డ్రింకింగ్,గ్యాంబ్లింగ్,గేమింగ్,మట్కా లాంటి వాటిని పూర్తిగా రూపుమాపేల కృషి చేయాలని తెలిపారు.ముఖ్యంగా గ్రామాల పరిధిలో రాజ్యాంగ విరుద్ధంగా విడీసీలు ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి జిల్లాలోని ప్రతి ఒక్క పోలీసు అధికారి పూర్తి స్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గంజాయిని అరికట్టాలని తెలిపారు.రానున్న దుర్గ నవరాత్రి మరియు శారదా దేవి ఉత్సవాలలో మండలాల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాలలో కమిటీ సభ్యులచే సమావేశాలు ఏర్పాటుచేసి డీజే లను ఏర్పాటు చేయరాదని,రాత్రి సమయాలలో మండపాలలో మగ వ్యక్తులు ఉండేలా చూసుకోవాలని,మహిళలకు రక్షణగా షీ టీం బృందాలు ఈవ్ టీజింగ్ జరగకుండా పర్యవేక్షిస్తుంటాయని,ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలియజేయాలన్నారు.ప్రజలకు విద్యార్థులకు చట్టం పట్ల నేరాల పట్ల భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రజలతో విద్యార్థులతో సత్సంబంధాలను మెరుగుపరిచే విధంగా నూతన కార్యక్రమాలను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలియజేశారు.అందులో భాగంగా ట్రాఫిక్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు,ఆంటీ డ్రగ్ క్లబ్,మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ,రోడ్ సేఫ్టీ క్లబ్,కాకి కిడ్స్ లాంటి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా జిల్లాలో ఆదివాసి యువతకు త్వరలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేసి మారుమూల ఆదివాసి గిరిజన యువకులకు లైసెన్సును ఏర్పాటు చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని






తెలిపారు.రౌడీలు సస్పెక్ట్ లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కఠినమైన చర్యలతో కట్టడి చేయాలని సూచించారు.ప్రజలను వడ్డీ పేరుతో నడ్డి విరిచే వ్యాపారుల పట్ల చట్ట ప్రకారం కఠినమైన చర్యలతో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.నెల రోజుల వ్యవధిలో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది సిబ్బంది అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు.రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా తనిఖీలు నిర్వహిస్తూ అనవసరంగా తిరిగి వారి నీ కట్టడి చేయాలని నేరస్తులను పట్టుకునేందుకు కనుగొనేందుకు ఇలాంటి చర్యలు ఉపయోగపడతాయని సూచించారు.పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు దర్యాప్తు కేసుల పురోగతిపై ప్రతి ఒక్క కేసును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్,డీఎస్పీలు పోతారం శ్రీనివాస్,ఎల్ జీవన్ రెడ్డి,సీహెచ్ నాగేందర్,హాసీబ్ ఉల్లాహ్,కమతం ఇంద్ర వర్ధన్,ఆదిలాబాద్ జిల్లా సీఐలు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు డిసిఆర్బి,ఎన్ఐబి,ఐటి కోర్,కమ్యూనికేషన్,ఫింగర్ ప్రింట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి బలవన్మరణం



సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము మద్దికుంట గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రంలో కదిరే హరీష్ (29) క్రిమిసంహారక మందు సేవించి బలవన్మరణానికి పాల్పడినట్లుగా, మృతుని తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ సిహెచ్ గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# నార్కోటిక్ స్నిఫర్ డాగ్ రోమా సహాయంతో పోలీసుల కొరియర్ సర్వీస్ సెంటర్ల తనిఖీ

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో,జిల్లా ఎస్పీ ఆదిలాబాద్ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసుల డాగ్ స్క్వాడ్ ద్వారా వివిధ ప్రదేశాలలో డ్రగ్స్‌ను గుర్తించడానికి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా,శుక్రవారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యాలయంలోని కొరియర్ సర్వీస్ సెంటర్లను పోలీస్ డాగ్ స్క్వాడ్ తనిఖీ చేసింది.డ్రగ్స్‌ను గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీస్ నార్కోటిక్ స్నిఫర్ డాగ్ రోమా సహాయంతో ఈ తనిఖీ జరిగింది.డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ రమేష్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ తనిఖీలో ఎటువంటి డ్రగ్స్ కనిపించలేదు.జిల్లాలో డ్రగ్స్‌ను నిర్మూలించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇండ్ల నిర్మాణం.

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

నిరుపేదలకు ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.మావల మండలంలోని దుబ్బగూడ కాలనీలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి,పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంతిల్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సొంతింటి కలను సహకారం చేసేందుకు కేంద్ర,ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినవని అన్నారు. లబ్ధిదారులు మధ్య దళారులను నమ్మకుండా,నేరుగా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టుకోవాలని సూచించారు ఆదిలాబాద్ నియోజకవర్గానికి 5500 ఇండ్లు మంజూరు చేయించడం జరిగింది అని చెప్పారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఎన్నికల తర్వాత అభివృద్ధి కార్యక్రమాలపైనే దృష్టి సారించడం జరుగుతుందని చెప్పారు.నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘుపతి,రవి రెడ్డి,దశరథ్, గంగారెడ్డి,నిఖిల్,ఆకుల ప్రవీణ్,ముకుందరావు,నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలపై వినూత్న ప్రచారం

ఆదిలాబాద్, సెప్టెంబరు19 (సమయజ్యోతి:

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ముఖ్ర (కే) గ్రామంలో ప్రభుత్వ 6గ్యారెంటీలపై వినూత్న రీతిలో ప్రచారం చేశారు. 6 గ్యారంటిలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను పథకాల వారీగా ఏ విధంగా మోసం చేసిందో గ్రామంలో ఇంటిటీకి, గ్రామంలో గోడలపై వాల్ పోస్టర్ లను మాజీ సర్పంచ్ మీనాక్షి అంటించి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు ఏ విధంగా మోసం చేసిందో మహాలక్ష్మి పథకం 2500,తులం బంగారం, 4000 పింఛన్, ఆడపిల్లలకు స్కూటీలు, సంపూర్ణ రుణమాఫీ, 15000 రైతు భరోసా, పథకాల వాల్ పోస్టర్‌ను గ్రామంలో అతికించి మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతొ ప్రజలను మోసం చేసింది అని, ఒక పథకం కూడా సరిగ్గా అమలు చెయ్యక ప్రజలను మోసం చేసిందని, 100 రోజుల్లో 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేస్తానని చెప్పి అధికారంలో వచ్చి 22 నెలలు అవుతున్న ఇంకా పూర్తిగా హామీలు అమలు చేస్తలేదని, అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని, ఇంటిటీకి తిరిగి బోర్డులను పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందించారు.మొత్తం 14 లక్షల విలువ గల 27 చెక్కులను లబ్దిదారులకు అందించారు.సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు.అటు చెక్కులు అందుకున్నవారు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృషి చేసిన కంది శ్రీనివాస రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్,మునిగెల నర్సింగ్,సామ రూపేష్ రెడ్డి,నాగర్కర్ శంకర్,అల్చెట్టి నాగన్న,ఫైజుల్లా ఖాన్,గుడిపట్టి నగేష్,కొండ గంగాధర్,బండారి సతీష్,సందా నర్సింగ్,రామ్ కుమార్,లోక ప్రవీణ్ రెడ్డి,మంచాల మల్లయ్య,రావుల సోమన్న యాదవ్,రమేష్,రాంరెడ్డి,మహమూద్,లత,సోనియా మంథని,ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్,ఆగస్టు19(సమయజ్యోతి:**

క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూరగాయల కత్తితో దాడి చేసి చంపేసింది. బతకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**సూర్యాపేట, ఆగస్టు19(సమయజ్యోతి:**

ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. అయితే వీరికి రేవంత్ సర్కార్ గత ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా అభివృద్ధే నా లక్ష్యం : కడియం శ్రీహరి

**హైదరాబాద్,ఆగస్టు19(సమయజ్యోతి:**



ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# మంటకలిసిన మానవత్వం

## వృద్ధురాలి మృతదేహాన్ని అడవిలో వదిలేసిన 108 సిబ్బంది

**నాగర్‌కర్నూల్, ఆగస్టు19 (సమయజ్యోతి:**

సమాజంలో రోజురోజుకూ మానవత్వం మంటకలిసిపోతుంది. ఈ కోవలోనే ఓ వృద్ధురాలి మృతదేహాన్ని నట్టఅడవిలో 108 సిబ్బంది వదిలేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ(29) అనే మహిళ గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మహబూబ్ నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా పరిస్థితి చేయి దాటిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ గురువారం సాయంత్రం మరణించింది. కాగా మృతదేహాన్ని 108 అంబులెన్స్ లో తీసుకువచ్చిన సిబ్బంది ఫరహాబాద్ చౌరస్తా వద్ద అడవిలో సాయంత్రం 6 గంటలకు వదిలి వెళ్లారు. అక్కడి నుంచి తమ స్వగ్రామమైన ఈర్లపెంటకు మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అన్నది అర్థం కాక రాత్రి అంతా మృతదేహం వద్ద రోదిస్తూ ఉండిపోయారు. ప్రభుత్వ వాహనమే కదా మా పెంటలో వదిలి పెట్టాలని వైద్య సిబ్బందిని వేడుకున్న పట్టించుకోకుండా అడవిలో వదిలిపెట్టి వెళ్ళిపోయారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలి వెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో మృతదేహాన్ని ఈర్లపెంటకు తీసుకెళ్లామని చెంచులు పేర్కొన్నారు.

# రేవంత్ టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్టు19 (సమయజ్యోతి:**

కాంగ్రెస్‌లో కొందరు నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ.. రేవంత్ రెడ్డికి చురకలంటించారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

# ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం

**న్యూఢిల్లీ,సెప్టెంబరు19 (సమయజ్యోతి:**





స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. - టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు- రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

> సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం
> కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు
> కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
> కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
> మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు
> సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

## -వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి-అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబరు19 (సమయజ్యోతి:**

నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మొబైల్ మెసేజ్‌ల రూపంలో సందేశాలు పంపాలని ఆదేశించారు. తీవ్రత అధికంగా ఉన్నప్పుడు అత్యవసరం అయితేనే బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని అధికారులకు సూచించి, తాగునీటి సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచి నీటి నాణ్యతను పరీక్షించాలలని పేర్కొన్నారు. ఎక్కడ తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. బస్తీలు.. లోతట్టు- ప్రాంతం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగర ప్రజలు ఇలాంటి పరిస్థితులలో మ్యాన్ హోల్ మూతలు తెరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. హైడ్రా, జిహెచ్ఎంసి, పోలీసు, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలి అని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# సోషల్ మీడియా ట్రోల్‌తో ప్రాచుర్యం కల్పించారు బిఆర్ఎస్‌కు రుణపడి ఉన్నా: ఎంపి చామల

**హైదరాబాద్,సెప్టెంబరు19 (సమయజ్యోతి:**

సోషల్ మీడియాలో తనను ట్రోల్ చేస్తూ ప్రాచుర్యం కల్పించిందే బిఆర్ఎస్ అని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. తాను ఏదీ మాట్లాడినా దాంట్లో నుంచి కొంత తీసేసి మరి కొంత ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు అని చామల కిరణ్‌కుమార్ రెడ్డి శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లడుతూ చెప్పారు. తనను ట్రోల్ చేస్తే భయపడి మాట్లాడడం ఆపేస్తానని వారు భావిస్తున్నారేమోనని ఆయన తెలిపారు. తాను ఒక్కసారి మీడియా సమావేశాన్ని నిర్వహిస్తే, బిఆర్ఎస్ నేతలు దానిని మూడు, నాలుగు రోజులు తిప్పుతూ ట్రోల్ చేస్తుంటారని ఆయన చెప్పారు. ఇది ఒక రకంగా తనకు మేలు కలుగుతున్నదన్నారు. నీటి పారుదల విషయంలో బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. బనకచర్లపై కొన్ని రోజులు డ్రామా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేస్తున్నదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీష్ రావు ఏకపాత్రాభినయం చేశారని ఆయన విమర్శించారు. పోతిరెడ్డి పాడుకు గండి కొట్టడానికి సహకరించింది బిఆర్ఎస్సేనని ఆయన విమర్శించారు. కృష్ణా నీటిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న బిఆర్ఎస్ నేత కె. చంద్రశేఖర్ రావు ఎందుకు మౌనంగా ఉన్నారని ఎంపి చామల ప్రశ్నించారు. బనకచర్ల, ఆల్మట్టి విషయంలో తమ ప్రభుత్వం అలసత్వంగా లేదని ఆయన తెలిపారు.

# సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు

## -మావోయిస్టు నేత జగన్ కీలక ప్రకటన!!-బహిరంగ ప్రకటనకు ఖండన

హైదరాబాద్,సెప్టెంబరు19(సమయజ్యోతి:

కామ్రేడ్ సోను పద్ధతిపై అధికారిక ప్రతినిధి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని దెబ్బతీస్నతందని అన్నారు. సోను అనుసరించిన పద్ధతి అర్థం కావటం లేదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఉద్యమాన్ని విడిచిపెట్టాలని భావిస్తే పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని చెప్పారు. తన అభిప్రాయాన్ని పార్టీ విభాగాలకు పంపించి ఉంటే జవాబులు దొరికేవి అన్నారు. అది చేయకుండా, ఈ విధంగా బహిరంగంగా ప్రకటిస్తే పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుతుందని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టమే తప్ప ఉపయోగపడదని పార్టీ తేల్చి చెప్పింది. “దేశంలోని ఏ పార్టీ అయినా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని చూస్తారా.” అని జగన్ ప్రశ్నించారు. అటువంటిది, రహస్య పార్టీ, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన యుద్ధ చర్యలు అమలు అవుతున్న వేళ మంచిగా ఆలోచించేవారు ఇలా చేయరని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలోపై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, అనవసరంగా నష్టపోవాలని ఎవరూ అనుకోవడం లేదని పార్టీ తెలిపింది. అయితే, ఈ సమస్యకు పరిష్కారం బహిరంగ ప్రకటనలతో అయ్యేది కాదని, భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు సహజంగానే జరుగుతాయని అర్థం చేసుకోవాలని సూచించింది. కామ్రేడ్ సోను ప్రకటన పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని, దీనితో గందరగోళ పడాల్సిన అవసరం లేదని అధికార ప్రతినిధి తేల్చిచెప్పారు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యం అన్నారు. ఫాసిస్ట్ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలి అని పార్టీ తన శ్రేణులకు, విప్లవ అభిమానులకు పిలుపునిచ్చింది. కాగా.. గత కొన్నేళ్లుగా దేశంలోని మావోయిస్టు విప్లవోద్యమ శిబిరాన్ని కకావికలం చేస్తున్నాయి. ఇప్పుడు ఆ శిబిరమే చీలిపోయిందన్న వాదన బలంగా వినిపించే ఘటన చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు మావోయిస్ట్ పార్టీని 2026 మార్చి నాటికి సమూలంగా నిర్మూలిస్తామని బహిరంగంగా ప్రకటిస్తోంది. ఆ దిశగానే నిర్మూలన చర్యలు తీవ్రతరం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ కేంద్ర కమిటీ కీలక నాయకుడు ‘సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నట్లు’ ప్రకటించడం విప్లవ శిబిరంలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. ఈ ప్రకటనపై మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి ‘జగన్’ తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అది పార్టీ నిర్ణయం కాదని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టం కలిగిస్తుందని ఒక ప్రత్యేక పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నాయకత్వంపై యుద్ధ దాడులు తీవ్రంగా కొనసాగుతున్న ఈ క్లిష్ట సమయంలో వచ్చిన ఈ తాజా ప్రకటన పార్టీలో అంతర్గత విబేధాలు, ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు చాలా ఏళ్ల నుంచి పథకాలు రచిస్తోంది. ‘కగార’ అనే పేరుతో భారీ స్థాయి యుద్ధ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల లక్ష్యం కేవలం క్యాడర్ మాత్రమే కాదు, నాయకత్వాన్ని, సహకరించే ప్రజలను కూడా నిర్మూలించడమేనని మావోయిస్టులు ఆరోపిస్తోంది.ఈ ఆపరేషన్ ఫలితంగా మావోయిస్టు పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. మే 21న జరిగిన దాడిలో ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ చనిపోయారు. అంతేకాకుండా, జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజరల్ రవి, మోడెం బాలకృష్ణ, పరేవశ సోరెన్ కూడా మృతి చెందారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ వంటివారు కూడా కన్నుమూశారు. ఈ భయంకరమైన దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొంతమంది రాష్ట్ర కమిటీ సభ్యులు, కింది స్థాయి కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితోనే సరెండర్ అయ్యారని ప్రస్తుతం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు జగన్. విప్లవ శిబిరంపై జరుగుతున్న యుద్ధ చర్యలను ఆపాలని దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, సంఘాలు, ప్రముఖులు విజ్ఞప్తులు చేశారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనూ ‘కగార’ యుద్ధ కాండను నిలుపుదల చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.2025 మార్చిలో కొంతమంది ప్రజాస్వామిక మేధావులు ‘పీస్ డైలాగ్ కమిటీ’గా ఏర్పడి, ప్రభుత్వానికి, మావోయిస్ట్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదన చేశారు. దీనికి జవాబుగా కేంద్ర కమిటీ స్పందిస్తూ కూంబింగ్‌లు, హత్యకాండను ఆపాలని, కొత్త క్యాంపుల నిర్మాణం నిలుపుదల చేసి శాంతియుత వాతావరణంలోనే చర్చలు జరపాలని స్పష్టంగా ప్రకటించింది. అని లేఖలో పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌లను పట్టించుకోకుండా, ఎటువంటి సడలింపులూ లేకుండా యుద్ధ చర్యలను కొనసాగిస్తూనే ఉంది. బీజేపీ నాయకులు అయితే, తాము మావోయిస్టులతో చర్చించేది లేదని, ఆయుధాలు విడిచిపెట్టి సరెండర్ కావాలని పదే పదే ప్రకటిస్తున్నారని జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఫాసిస్ట్ భావజాలంతో, రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగించి తీరుతామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తోందని ఆరోపించారు. ఈ ప్రతికూల వాతావరణంలోనే, కీలకమైన అంతర్గత సంక్షోభం తెరపైకి వచ్చింది. కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ సోను, సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ప్రకటిస్తూ, తమ అభిప్రాయాలను తెలుసుకోవడానికి నెల రోజులు సమయం ఇవ్వాలని కోరారు. సుదీర్ఘంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఇమెయిల్ అడ్రస్‌కు పంపాలని ఆయన కోరారు. ఇది సరైన పద్ధతి కాదని అని లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు జగన్. ఒక సీనియర్ నాయకుడు, అదీ తీవ్ర దమనకాండ జరుగుతున్న సమయంలో, ఇంటర్నెట్ మాధ్యమంగా పార్టీ మౌలిక సిద్ధాంతమైన సాయుధ పోరాట విరమణ గురించి బహిరంగంగా ప్రకటించడం ఈ మొత్తం వ్యవహారంలో ప్రత్యేకతను సంతరించుకుంది. దీంతో పార్టీ శ్రేణులలో తలెత్తిన గందరగోళాన్ని తగ్గించడానికి జగన్ ఈ కీలక ప్రకటన చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసమే..

## -కాంగ్రెస్‌లో చేరలేదు, కలిసి పనిచేస్తున్నా..-రాజకీయాలను కేసీఆర్ భ్రష్టు పాటించారు

## -పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందెవరు? -మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్,సెప్టెంబరు19(సమయజ్యోతి:

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో ఒకరైన స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన కామెంట్స్ చేశారు. హన్మకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం మాట్లాడుతూ బీఅర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 36 మంది శాసన సభ్యులను పార్టీలో చేర్చుకొని అందులో ఇద్దరికీ మంత్రి పదవి కూడా ఇచ్చారని కడియం శ్రీహరి గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతో కలిసి పనిచేయడం ద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని కాంగ్రెస్‌తో నడవడం జరుగుతుందని కడియం క్లారిటీ ఇచ్చారు. గత పదిహేను సంవత్సరాలుగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గానికి జరిగిన అన్యాయాన్ని కొంతైనా పూడ్చవచ్చని కాంగ్రెస్‌తో పని చేస్తున్నానని, ఉపముఖ్యమంత్రిగా ఉన్నని రోజులు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదని కడియం శ్రీహరి అన్నారు. కేసీఅర్ డిల్లీలో ఉన్న తనను పిలిచి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చారని ఆయన తెలిపారు. రాజకీయ వ్యవస్థను కేసీఆర్ భ్రష్టు పట్టించారని కడియం శ్రీహరి ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో వివిధ పార్టీల నుంచి 36 మంది ఎమ్మెల్యేలను బీ అర్ఎస్‌లో చేర్చుకున్నారని అందులో శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డికి మంత్రిపదవులు ఇచ్చారని కడియం గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఎవరితో రాజీనామా చేయించలేదని తెలిపారు. సభ్యత్వం రద్దు కాలేదని కడియం అన్నారు. అధికారం కోల్పోయిన తరువాత ఫాం హౌస్‌కు పరిమితమైన కేసీఅర్‌కు ఇప్పుడు రాజకీయాలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం.. మరొకరు చేస్తే వ్యభిచారమా అని ఘాటుగా స్పందించారు. కేసీఆర్ తెలంగాణాను ఆగమం చేశారని కడియం ఆరోపించారు. నేను రాజకీయాల్లో ఎవరికీ పాదాభివందనం చేయలేదని.. నీతి.. నిజాయితీతో రాజకీయాల్లో ప్రజల కోసం పని చేస్తున్నానని అన్నారు.పార్టీ మారారని బీఅర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లిందని కోర్టు మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పిందే తప్ప, సభ్యత్వాన్ని రద్దు చేయమని చెప్పలేదని కడియం శ్రీహరి అన్నారు. స్పీకర్ తనకు వివరణ ఇవ్వాలని నోటీస్ ఇచ్చారనీ వివరణ ఇచ్చే సమయంలో ఉందని కడియం చెప్పారు. ఏదీ ఏమైనా స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు పార్టీ ఫిరాయింపులకు కడియం శ్రీహరి వ్యతిరేకమని, వ్యక్తిగతంగా ఫిరాయింపులను సమర్థించబోనని కడియం అన్నారు. కానీ నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం తప్పని పరిస్థితుల్లో పార్టీ మారాల్సి వస్తుందని కడియం చెప్పారు. నేను పార్టీలో ఉన్నాననే స్పీకర్ చెబుతానని కడియం చెప్పారు.మెడిసిన్ చదువుకొని కొంతమంది సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని కడియం మండిపడ్డారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. రాజకీయ విమర్శలు ఉండాలే కానీ వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని పరోక్షంగా రాజయ్యకు చురకలంటించారు. నాకు బూతులు వచ్చు.. మాటలు వచ్చు, పుట్టింది అదే కాలనీలోనేనని కడియం అన్నారు. తాను మాట్లాడేందుకు సభ్యత, సంస్కారం అడ్డు వస్తుందని తెలిపారు. వాళ్ళ వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. 15 సంవత్సరాలు అధికారంలో ఉండి చిలిపి పనులు, దళిత బంధు, బి ఫాం అమ్ముకున్న వ్యక్తులతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజయ్యపై మండిపడ్డారు.స్టేషన్ అభివృద్ధికి సీఎం చొరవ తీసుకున్నారన్నారు కడియం. 148 కోట్లు దేవాదుల ఉప కాల్వల కోసం నిధులు ఇచ్చారన్నారు. దీనివల్ల చివరి ఆయకట్టు వరకు గోదావరి నీళ్లు వెళ్తున్నాయని వివరించారు. తొలిసారి అనేక చెరువులు నింపుకున్నామని సవరించిన 1015 కోట్లతో ప్యాకేజీ 6తో రిజర్వాయర్లు, చెరువులు నింపనున్నామన్నారు. గోదావరి జలాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఇదంతా కాంగ్రెస్ వల్ల సాధ్యమైందని తెలిపారు. స్టేషన్ ను ఎడ్యుకేషన్ హబ్ చేయాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని కడియం తెలిపారు.

# ఎమ్మెల్యేలను దొంగిలించడం నేరం కాదా?

## -ఓట్ల చోరీ కంటే ఎమ్మెల్యేల చోరీ పెద్దది-దమ్ముంటే వారితో రాజీనామాలు చేయించాలి

## -రాహుల్ గాంధిది రెండు నాల్కల ధోరణి-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబరు19(సమయజ్యోతి:

ఓట్ చోరి కంటే ఎమ్మెల్యేల చోరి పెద్ద నేరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల చోరిపై మాట్లాడకపోవడం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయిస్తేనే ఓట్ చోరిపై మాట్లాడే నైతిక అర్హత ఉంటుందన్నారు. ఓట్ చోరీపై గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ పార్టీ చేసిన ఎమ్మెల్యేల చోరీపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఓట్ల చోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి సిగ్గు,శరం ఉంటే బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పుడే ఆయనకు ఓట్ల చోరీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉంటుందని స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి పాఠాలు చెప్పి, గల్లీలో అదే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వెన్నతో పెట్టిన విద్య అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతూ ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల దొంగతనం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న రాహుల్ గాంధీకి, తెలంగాణలో ఆయన పార్టీ చేస్తున్న ఎమ్మెల్యేల దొంగతనం కనిపించకపోవడం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏలో ఉన్న ద్వంద్వ ప్రమాణాలకు , రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని విమర్శించారు.బీఆర్ఎస్ సిద్ధాంతాలు కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి తెలంగాణ ప్రజలు గెలిపించిన పది మంది ఎమ్మెల్యేలను అధికార మదం, డబ్బును ఎరగా చూపించి కాంగ్రెస్ లో చేర్చుకోవడం అనైతికం, సిగ్గుమాలిన చర్య కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజా తీర్పును కాలరాసి కాంగ్రెస్ చేసిన సిగ్గుమాలిన చర్య ఓట్లను దొంగిలించడం కంటే ఘోరమైన నేరం అన్నారు. ఓట్ చోరీ గురించి మాట్లాడే ముందు, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన ఎమ్మెల్యేల చోరీపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసి సంతలో పశువుల్లా తెలంగాణ లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన తీరుపై భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసిన రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు కేటీఆర్. ఫిరాయింపులతో తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. దమ్ము,



ధైర్యం ఉంటే, పార్టీ మారిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. ఎవరి బలం ఏంటో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు అనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు రాజకీయాలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, సరైన సమయంలో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు.

# టికెట్ల ధరలపై ఆర్టీసీ యాజమాన్యం క్వారిటీ

హైదరాబాద్,ఆగస్టు19(సమయజ్యోతి:

పండుగల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది. ప్రధాన పండగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. ‘ అని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోందని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదీ వరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదీల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుందని పేర్కొంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదని స్పష్టం చేసింది. పండగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని.. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది.

# నిరుద్యోగులే కాంగ్రెస్ పద్తరు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,ఆగస్టు19(సమయజ్యోతి:

కాంగ్రెస్ పార్టీని నిరుద్యోగులే పనిపడ్డరు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది. అశోక్ సర్‌ను గాంధీ హాస్పిటల్‌కు కాకుండా ఐసీయూ లేని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి బలవంతంగా తరలించడంలోనే ఈ కుట్ర అర్థం అవుతుంది. నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరకు ఆయన జై తెలంగాణ అని నినదించారు.

# త్వరలో టూరిజం కాన్‌క్లేవ్ పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యం మంత్రి జూపల్లి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబరు19 (సమయజ్యోతి:

తెలంగాణలో త్వరలోనే అత్యున్నత స్థాయి టూరిజం కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు- మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఈ టూరిజం కాన్‌క్లేవ్ ఏర్పాటు-చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు టూరిజం శాఖ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం ట్రావెల్, టూరిజం ఫెయిర్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి జూపల్లి కృష్ణారావు. కొత్త పర్యాటక విధానం ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలకు కాంక్లేవ్ దోహదం చేయనుందని తెలిపారు. టూరిజం రంగంలో పెట్టు-బడులు పెట్టాలని సూచించారు. పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ప్రపంచ స్థాయి పర్యాటకానికి కావాల్సిన వనరులన్నీ తెలంగాణలోనే ఉన్నాయని వివరించారు. తెలంగాణ పర్యాటకానికి తగిన స్థాయిలో ప్రచారం లభించలేదని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఎగ్జిబిటర్లు, ట్రావెల్ , హాస్పిటాలిటీ- రంగంలో తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ బతుకమ్మ పండుగ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. చారిత్రక వెయ్యి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ వేడుకలు ప్రారంభం అవుతాయని జూపల్లి తెలిపారు.

# పులి దాడిలో ముగ్గురు మృతి తెలంగాణ సరిహద్దుల్లో ఘటన

హైదరాబాద్, సెప్టెంబరు19 (సమయజ్యోతి:

తెలంగాణ సరిహద్దుల్లో పులుల దాడులు దడ పుట్టిస్తున్నాయి. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో జరిగిన ఈ పులుల దాడుల్లో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఒకే రోజు వేర్వేరు చోట్ల ముగ్గురిపై దాడి చేశాయి. మృతుల్లో ఓ మహిళ, ఓ పురుషుడు, ఓ బాలుడు ఉన్నాడు. ఈ మూడు ఘటనలతో చంద్రపూర్ జిల్లాలో జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా బ్రహ్మపురి అటవీ ప్రాంతంలో పులి దాడిలో లాఖపూర్ గ్రామానికి చెందిన సునీల్ రౌత్ (32) అనే పశువుల కాపరి మృతి చెందాడు. గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో పశువులు మేపడానికి వెళ్లిన సునీల్ పై పొదల్లో దాక్కుని ఉన్న పులి దాడి చేసి చంపేసింది. చిమూర్ తాలూకాలోని మౌజా లావరీ గ్రామానికి చెందిన మహిళ విద్యా కైలాస్ మస్రామ్ (40) తన పొలంలో పనికి వెళ్లినప్పుడు ఆమెపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో మౌజా లావరీ గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. సిందేవాహి తాలూకాలోని గడ్బోరి గ్రామంలో గురువారం రాత్రి ప్రశీల్ బాబన్ మంకర్ (9)అనే బాలుడిని ఇంటి ప్రాంగణం నుంచి చిరుత పులి అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. అటవీ ప్రాంతంలో బాలుడి మృత దేహం గుర్తించారు. ఈ ప్రాంతంలో వన్య ప్రాణులతో ముప్పు ఉందని గ్రామస్తులు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు
# రివర్స్ అయ్యాయి



అసెంబ్లీలో సాగునీటి రంగంపై ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

గత ప్రభుత్వ చేతకానితనంతోనే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని విమర్శ

2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేసి చూపిస్తామని స్పష్టం

రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం

గత ఐదేళ్లలో సాగునీటిపై అతి తక్కువ ఖర్చు చేశారంటూ గణాంకాలతో విమర్శ

738 కిలోమీటర్ల నుంచి నీళ్లిచ్చి కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానన్న సీఎం

సమయజ్యోతి

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా తిరోగమనంలో పయనించిందని, విధ్వంసంతో పరిపాలన ప్రారంభించిన వారు విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణపై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గత పాలకుల అసమర్థత, అహంకారం వల్లే రూ. 400 కోట్లతో నిర్మించిన పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. కాంట్రాక్టర్లను మార్చవద్దని కేంద్ర జలసంఘం సూచించినా పెడచెవిన పెట్టడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబరు నాటికి పూర్తి చేసి, పోలవరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రబాబు సభకు హామీ ఇచ్చారు.సాగునీటి రంగంపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని గణాంకాలతో సహా ఎత్తిచూపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై రూ. 68,417 కోట్లు ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 28,376 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే బడ్జెట్‌లో రూ. 12,454 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం పనులను, గత ఐదేళ్లలో కేవలం 3.84 శాతం మాత్రమే ముందుకు తీసుకెళ్లారని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలోని నదుల అనుసంధానం ద్వారానే శాశ్వత నీటి భద్రత సాధ్యమని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టం చేశారు. ఒకప్పుడు రాయలసీమలో వేరుశనగ వేసిన రైతులకు పెట్టుబడి కూడా రాని దుస్థితి ఉండేదని, తాము అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతుంటే, శ్రీశైలం ఎడమగట్టు కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా నీరందించి ఆ సమస్యను పరిష్కరించిన చరిత్ర తమదేనని చెప్పారు.ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలోని జలాశయాలు 94 శాతం నిండాయని, సమర్థవంతమైన నీటి నిర్వహణతో భూగర్భ జలాలు కూడా పెరిగాయని సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో భూగర్భ జలాలను పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. దివంగత ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల దూరం నీటిని తరలించి, తన నియోజకవర్గమైన కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానని చంద్రబాబు భావోద్వేగంతో ప్రస్తావించారు. రూ. 3,800 కోట్లతో 468 చెరువులను నింపే కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితేనే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేయడం వల్లే, నాడు ప్రధాని మోదీ సహకారంతో ఆ ప్రాజెక్టు ఈ స్థాయికి వచ్చిందని సీఎం తెలిపారు.

# లాభాలకు బ్రేక్: పడిపోయిన మార్కెట్లను ఆదుకున్న అదానీ షేర్లు!

స్టాక్ మార్కెట్లో లాభాల స్వీకరణ

మూడు రోజుల జోరుకు అడ్డుకట్ట

ఐటీ, బ్యాంకింగ్ రంగాల దిగ్గజాల్లో అమ్మకాల ఒత్తిడి

సెబీ క్లీన్ చిట్‌తో అదానీ షేర్ల ర్యాలీ!

సమయజ్యోతి



భారత స్టాక్ మార్కెట్లలో వరుస మూడు రోజుల లాభాల జోరుకు శుక్రవారం అడ్డుకట్ట పడింది. ఐటీ, బ్యాంకింగ్ వంటి కీలక రంగాల దిగ్గజ షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. అయితే, అదానీ గ్రూప్ షేర్లలో అనూహ్యమైన ర్యాలీ చోటుచేసుకోవడం మార్కెట్లను భారీ పతనం నుంచి కాపాడింది. అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణల విషయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) క్లీన్ చిట్ ఇవ్వడం అదానీ షేర్లకు కలిసొచ్చింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 387.73 పాయింట్లు నష్టపోయి 82,626.23 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.55 పాయింట్లు తగ్గి 25,327.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభం నుంచే బలహీనంగా కదలాడిన సూచీలు, అమ్మకాల ఒత్తిడితో మరింత కిందకు పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 82,485.92 పాయింట్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది.ఒకవైపు మార్కెట్ మొత్తం డీలా పడినా, అదానీ గ్రూప్ స్టాక్స్ మాత్రం దుమ్మురేపాయి. అదానీ పవర్ షేరు ఏకంగా 13.42% ఎగబాకగా, అదానీ టోటల్ గ్యాస్ 7.55% లాభపడింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.25%, అదానీ పోర్ట్స్ 1.15% మేర వృద్ధిని నమోదు చేశాయి.నష్టపోయిన షేర్ల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ బ్యాంక్, టాటా మోటార్స్, ఐటీసీ వంటి దిగ్గజాలు ఉన్నాయి. మరోవైపు, అదానీ పోర్ట్స్‌తో పాటు ఎస్‌బీఐ, ఎన్టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే.. ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఆటో, ఐటీ, ఎఫ్ఎంసీజీ సూచీలు నష్టపోయాయి. అయితే, స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు నిలకడగా ట్రేడ్ అయ్యాయి.ఇక డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ స్వల్పంగా బలపడి 88.10 వద్ద ముగిసింది. గత సెషన్‌లో ఇది 88.13 వద్ద ఉంది.

# టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్యే
## సీఎం చంద్రబాబు సమక్షంలో చేరే అవకాశం

అమరావతి, ఆగస్టు19(సమయజ్యోతి):

వైసీపీ ఎమ్మెల్యే ఒక్కొక్కరూ టీడీపీ గూటికి చేరుతున్నారు. ఈనేపథ్యంలోనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్.. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి సీఎం చంద్రబాబు నాయుడు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీతోపాటు అనుభవిస్తున్న పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వీరి ఎమ్మెల్సీ రాజీనామాలపై శాసనమండలి చైర్మన్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీని ఒకొక్కరుగా వీడుతున్నారు. ఆ జాబితాలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన విజయసాయిరెడ్డి సైతం ఉన్నారు. ఆయన ఆ పదవికే కాదు.. రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. అలాగే వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన పలువురు ఎంపీలు సైతం పార్టీతోపాటు ఆ పదవికి సైతం గుడ్ బై చెప్పేశారు. ఆ జాబితాలో తాజాగా ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు చేరారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
## టీటీడీ ఈవో అనికుమార్

అమరావతి, ఆగస్టు19(సమయజ్యోతి:

తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంతో పాటు టీటీడీలోని అన్ని విభాగాల సమన్వయం కోసం చివరి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించామని తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు అందించాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. ఈనెల 28న సాయంత్రం 6:30 గంటలకు శ్రీవారి గరుడసేవ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ధ్వజారోహణం రోజున సీఎం చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని టీటీడీ ఈవో పేర్కొన్నారు. రూ 5.5 కోట్లతో విద్యుత్ దీపాలంకరణలు, ఇంజనీరింగ్ పనులు చేశామని, దాతలు సహకారంతో రూ 3.5 కోట్లతో పుష్పాలంకరణలు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనుల కోసం అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు, గదులు రద్దు చేశామని.. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులకు 1.16 లక్షల రూపాయల ప్రత్యేక దర్శన టిక్కెట్లను భక్తులకు విక్రయించామని తెలిపారు. 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ పెట్టామన్నారు. 36 ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశామన్నారు. 20 హెల్ప్ డెస్క్‌లు, ఐదు భాషల్లో భక్తులకు సమాచార వ్యవస్థను కల్పించామని చెప్పారు. గరుడ సేవ రోజున మాడవీధుల్లో రెండు లక్షల మందికి అన్నప్రసాదాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక టీమ్‌గా ఉదయం నుంచి భక్తులకు అన్నప్రసాదాలు, బిస్కెట్లు, పాలు పంపిణీ చేస్తామని అన్నారు. ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకు వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం భక్తులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. తిరుమలలో నాలుగు వేల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉందన్నారు. తిరుపతిలో ఐదు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని.. పార్కింగ్ ప్రదేశాలలో ఆర్టీసీ బస్సులు ఉంటాయన్నారు. 28 రాష్ట్రాల నుంచి 290 కళాబృందాలతో బ్రహ్మోత్సవాల్లో కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు జాతీయ స్థాయిలో ఔట్‌లుక్ తీసుకొచ్చే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల కళాబృందాలకు అవకాశం కల్పించామన్నారు. గ్యాలరీల ద్వారా 2 లక్షల మంది భక్తులు గరుడ వాహన సేవను దర్శించుకుంటారన్నారు. తిరుమల నంబి, వసంత మండపం, మేదరమెట్ట, వరాహస్వామి కార్నర్‌లలో... ప్రతి కార్నర్‌లో గరుడ వాహనాన్ని 45 నిమిషాలు నిలబెడతామన్నారు. గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ప్రాంతాల్లో వేచి ఉన్న భక్తుల్లో సుమారు 40 వేల మందికి మాడవీధి మూలల్లో వాహనదర్శనం కల్పిస్తామన్నారు.ఫేక్ వార్తలు, ప్రచారాలు చేసేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా సోషల్ మీడియా



వినియోగం పెంచామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీటీ, విజిలెన్స్, పోలీస్ సంయుక్తంగా స్పెషల్ సోషల్ మీడియా టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫేక్ న్యూస్‌లపై సోషల్ మీడియా టీమ్ స్పెషల్ ఫోకస్ పెడుతుందన్నారు. భక్తుల మనోభావాల దెబ్బతీసేలా టీటీడీపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా తీసుకుంటామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ హెచ్చరికలు జారీ చేశారు.


# టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్యే
## సీఎం చంద్రబాబు సమక్షంలో చేరే అవకాశం

అమరావతి, ఆగస్టు19(సమయజ్యోతి:

వైసీపీ ఎమ్మెల్యే ఒక్కొక్కరూ టీడీపీ గూటికి చేరుతున్నారు. ఈనేపథ్యంలోనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్.. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి సీఎం చంద్రబాబు నాయుడు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీతోపాటు అనుభవిస్తున్న పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వీరి ఎమ్మెల్సీ రాజీనామాలపై శాసనమండలి చైర్మన్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీని ఒకొక్కరుగా వీడుతున్నారు. ఆ జాబితాలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన విజయసాయిరెడ్డి సైతం ఉన్నారు. ఆయన ఆ పదవికే కాదు.. రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. అలాగే వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన పలువురు ఎంపీలు సైతం పార్టీతోపాటు ఆ పదవికి సైతం గుడ్ బై చెప్పేశారు. ఆ జాబితాలో తాజాగా ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు చేరారు.


# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పుమూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి, ఆగస్టు19(సమయజ్యోతి:

ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# మైసూర్ దసరా ఉత్సవాలకు భాను ముస్తాక్
## ఆ పిటిషన్‌ను కొట్టిపారేసిన కోర్టు

బెంగళూరు, ఆగస్టు19(సమయజ్యోతి:

కర్ణాటకలోని మైసూరు నగరంలో ప్రతి ఏటా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఒక ముఖ్య వ్యక్తిని ఆహ్వానిస్తుంది. ఈసారికి ప్రముఖ రచయిత, బుకర్ ప్రైజ్ విజేత భాను ముస్తాక్‌కు ఆహ్వానం పంపింది. ఈ నెల 22న మైసూరులో జరిగే దసరా ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని ఈ నెల 3న ఆయనకు ఆహ్వానం పంపింది. దీనిపై ప్రతిపక్ష బీజేపీ సహా పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. భాను ముస్తాక్‌కు ఆహ్వానాన్ని సవాల్ చేస్తూ హెచ్ఎస్ గౌరవ్ అనే వ్యక్తి కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. భాను ముస్తాక్ హిందూ మతానికి వ్యతిరేకంగా, కన్నడ ప్రజలకు వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆమె చేతుల మీదుగా దసరా ఉత్సవాలను ప్రారంభించడం హిందూ సంప్రదాయనికి విరుద్ధమని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. కాబట్టి భాను ముస్తాక్‌కు ఆహ్వానాన్ని రద్దు చేసుకునేలా కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అయితే ఆ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో గౌరవ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు సైతం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. భాను ముస్తాక్‌ను దసరా ఉత్సవాలకు ఆహ్వానించడం ప్రజల చట్టపరమైన హక్కులకుగానీ, రాజ్యాంగపరమైన హక్కులకుగానీ భంగం కలిగించదుగా అని వ్యాఖ్యానించింది. భాను ముస్తాక్ బుకర్ ప్రైజ్ గెలిచినందుకు గౌరవంగా దసరా ఉత్సవాల ప్రారంభానికి ఆహ్వానించామని, అందులో తప్పేముందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ప్రశ్నించారు.

# సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

అమరావతి, ఆగస్టు19(సమయజ్యోతి:

మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ళ దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.



## సూపర్-4కి లంక, బంగ్లాదేశ్

ఆసియాకప్ 2025 సూపర్-4 జట్లపై స్పష్టత వచ్చింది. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆఫ్గానిస్తాన్ పై శ్రీలంక 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో గ్రూప్-బి నుంచి లంకతోపాటు బంగ్లాదేశ్ సూపర్ -4కి చేరుకుంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి ఇండియా, పాకిస్తాన్ లు ఈ దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. అబుధాబిలో జరిగిన ఈమ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ స్టన్నింగ్ ఫిఫ్టీ (22 బంతుల్లో 60, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) సిక్సర్ల వర్షం కురిపించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో నువాన్ తుషారకు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ కు దిగిన లంక.. 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 171 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ కుశాల్ మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (52 బంతుల్లో 74 నాటౌట్, 10 ఫోర్లు) తో మెరిసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ ఒక వికెట్ తీసి పొదుపుగా బౌలింగ్ చేశాడు. ఈ విజయంతో టోర్నీ నుంచి ఆఫ్గాన్ నిష్క్రమించింది. ఇప్పటికే హాంకాంగ్ కూడా నాకౌట్ అయిన సంగతి తెలిసిందే. దీంతో లంకతోపాటు బంగ్లా కూడా సూపర్-4కి అర్హత సాధించాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు శుభారంభం దక్కలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ (14), సాదిఖుల్లా అటల్ (18) త్వరగానే పెవిలియన్ కు చేరారు. మిడిలార్డర్ కూడా విఫలం కావడంతో ఓ దశలో 79 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో రషీద్ ఖాన్ (24) తో కలిసి నబీ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి, జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఆఫ్గాన్ భారీ స్కోరు సాధించగలిగింది. కాస్త పెద్ద టార్గెట్ తోనే బరిలోకి దిగిన లంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఫామ్ లో ఉన్న పతుమ్ నిసాంక (6), కమిల్ మిషార (4) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో కుశాల్ పెరీరా (28) తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని మెండిస్ నెలకొల్పాడు. వీరిద్దరూ ఆఫ్గాన్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొని, మూడో వికెట్ కు 45 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ ను కుదుట పర్చారు. ఆ తర్వాత పెరీరా ఔటైనా, మెండిస్ మాత్రం జోరు తగ్గించలేదు. 40 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. కమిందు మెండిస్ (26 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అబేధ్యమైన ఐదో వికెట్ కు వీరిద్దరూ 52 పరుగులు జోడించడం విశేషం. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిచి, అజేయంగా లంక నిలవడం విశేషం. శనివారం నుంచి సూపర్-4 మ్యాచ్ లు ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో బంగ్లాతో లంక తలపడనుంది.

# యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్

## విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ



టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్స్‌లతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు.యూఏఈతో మ్యాచ్‌లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్‌గా మలిచిన అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో షాహిన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్‌లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహిన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్‌గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్‌గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్స్‌లు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్‌తో పాటు 2011 వన్డే ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్‌లో క్యాన్సర్‌తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్‌కు చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

# శతక్కొట్టిన పడిక్కల్, ధ్రువ్ జురెల్!



సొంతగడ్డపై ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి అనధికారిక టెస్ట్‌ను భారత్-ఏ డ్రా చేసుకుంది. లక్నో వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత-ఏ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేశారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్-ఏ 98 ఓవర్లలో 532/6 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది. సామ్ కొన్‌స్టాస్(109), జోష్ ఫిలిప్పే(123 నాటౌట్) శతకాలతో రాణించగా.. కాంప్‌బెట్ కెల్లవ్(88), లియామ్ స్కాట్(81), కూపర్ కొన్నొల్లీ(70) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్ష్‌దూబే మూడు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కింది.అనంతరం భారత్-ఏ తొలి 141.1 ఓవర్లలో 531/7 స్కోర్ వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(150), ధ్రువ్ జురెల్(140) హాఫ్ సెంచరీలతో రాణించగా.. నారయణ జగదీశన్(73), సాయి సుదర్శన్(73) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో కోరే మూడు వికెట్లు తీయగా.. ఓ నీల్, గ్జేవియర్, లియామ్ స్కాట్, కూపర్ కొన్నొల్లీ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 56 పరుగులు చేసింది. ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల అంపైర్లు డ్రాకు అంగీకరించారు.సెప్టెంబర్ 23 నుంచి లక్నో వేదికగానే ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌తో పాటు మహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగనున్నారు. వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు ఈ మ్యాచ్‌తో రిథమ్ అందుకోనున్నారు. ఈ రెండు అనధికారిక టెస్ట్ సిరీస్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లకు వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో చోటు దక్కనుంది.



# మిచెల్ పెర్రీ విచిత్రమైన రికార్డు

క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డులు ఎన్నో ఉంటాయి. కానీ ఈ రికార్డు మాత్రం ఒక బౌలర్‌కు నిజంగానే షాక్‌నిచ్చింది. ఆస్ట్రేలియా వన్డే కప్‌లో మిచెల్ పెర్రీ అనే బౌలర్ తన బౌలింగ్‌లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి, ఒక అరుదైన సెంచరీ నమోదు చేసుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న వన్డే కప్‌లో విక్టోరియా జట్టుకు చెందిన బౌలర్ మిచెల్ పెర్రీ ఒక విచిత్రమైన రికార్డును సాధించాడు. బ్యాటింగ్‌లో సెంచరీ చేస్తే గర్వంగా అనిపిస్తుంది, కానీ బౌలర్‌గా సెంచరీ చేస్తే మాత్రం బాధే మిగులుతుంది. పెర్రీ విషయంలో ఇదే జరిగింది. అతను తన బౌలింగ్‌లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ చెత్త రికార్డుతో అతడి పేరు ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన బౌలర్‌గా నమోదైంది.విక్టోరియా జట్టు తరపున తస్మానియన్ టైగర్స్ జట్టుపై ఆడుతూ మిచెల్ పెర్రీ 9.3 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చాడు. అయితే, అదృష్టం కొద్దీ ఒక పరుగుతో ఆస్ట్రేలియా వన్డే కప్‌లో అత్యంత ఖరీదైన బౌలర్‌గా నిలవకుండా తప్పించుకున్నాడు. ఈ రికార్డు ఇంతకుముందు విక్టోరియా బౌలర్ విల్ సదర్‌లాండ్‌పై ఉంది. సదర్‌లాండ్ 10 ఓవర్లలో 102 పరుగులు ఇచ్చాడు.తస్మానియన్ టైగర్స్ జట్టు 49.3 ఓవర్లలో 381 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ భారీ స్కోర్‌కు మిచెల్ పెర్రీ బౌలింగ్ కూడా ఒక కారణం. మొత్తం 381 పరుగులలో పెర్రీ ఒక్కడే 101 పరుగులు ఇచ్చాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. అతను ఈ మ్యాచ్‌లో విక్టోరియా జట్టుకు అత్యంత విజయవంతమైన బౌలర్‌గా కూడా నిలిచాడు. తస్మానియన్ టైగర్స్ కోల్పోయిన 10 వికెట్లలో, 4 వికెట్లు పెర్రీకే దక్కాయి. అంటే, ఒకేసారి అత్యంత ఖరీదైన బౌలర్‌గా, అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలవడం చాలా విచిత్రం.ఈ మ్యాచ్‌లో తస్మానియన్ బ్యాట్స్‌మెన్‌లు చెలరేగి ఆడారు. ముఖ్యంగా, మాథ్యూ వేడ్ కేవలం 68 బంతుల్లో 6 సిక్స్‌లు, 8 ఫోర్ల సహాయంతో 105 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 154.41గా ఉంది. వేడ్‌తో పాటు, మిచెల్ ఓవెన్ 252కి పైగా స్ట్రైక్ రేట్‌తో 53 పరుగులు చేయగా, నిఖిల్ చౌదరి 49 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ విధ్వంసకర బ్యాటింగ్ ముందు పెర్రీ బౌలింగ్ తేలిపోయింది.

# వరల్డ్ రికార్డ్ సాధించిన నబీ



ఆఫ్గానిస్థాన్ సీనియర్ ఆల్?రౌండర్ మహ్మద్ నబీ శ్రీలంకతో మ్యాచ్?లో వరల్డ్? రికార్డ్? సాధించాడు. ఈ మ్యాచ్?లో అఫ్గాన్ ఓడిపోయినప్పటికీ, నబీ తన తుఫాన్ ఇన్నింగ్స్?తో అలరించాడు. బౌండరీలతో ప్రత్యర్థి శ్రీలంక బౌలింగ్?ను ఊచకోత కోశాడు. నబీ ఈ మ్యాచ్?లో 22 బంతుల్లోనే 60 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో తన పేరును పలు రికార్డుల్లో నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో అఫ్గాన్ బ్యాటింగ్?లో నబీ ఇన్నింగ్సే హైలైట్. ఏడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చిన నబీ 272.73 స్ట్రైక్? రేట్?తో విశ్వరూపం ప్రదర్శించాడు. అతడు తమ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ దునిత్ వెలలాగే బౌలింగ్?లో వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి అందరి దృష్టిని ఆశ్చర్యానికి గురి చేశాడు. తొలి మూడు బంతులను స్టాండ్స్?లోకి పంపాడు. నాలుగో బంతి నో బాక్ కాగా, తర్వాత రెండు బంతుల్లోనూ రెండు సిక్స్?లతో అలరించాడు. ఆఖరి బంతికి రనౌట్?గా వెనుదిరిగాడు. దీంతో 20వ ఓవర్లో అఫ్గాన్?కు ఏకంగా 32 పరుగులు వచ్చాయి. ఈ మ్యాచ్?లో నబీ ఆఖరి ఓవర్లో హాఫ్ సెంచరీ మార్క్?కు చేరుకున్నాడు. అతడు 20 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్?లో మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌తో ఆసియా కప్ చరిత్రలోనే (%u%20 ఫార్మాట్) అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన అతిపెద్ద వయస్కుడిగా అరుదైన ఘనత సాధించాడు. ప్రస్తుతం నబీ వయస్సు 40 సంవత్సరాల 260 రోజులు. కాగా, 40ఏళ్లు దాటినా నబీ ఇంకా ఇంటర్నేషన్ టీ20ల్లో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 40ఏళ్ల తర్వాత హాఫ్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్?గాను నబీ రికార్డు సాధించాడు. ఈ లిస్ట్?లో టాప్ ప్లేస్?లో విండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ ఉన్నాడు. అతడు 2021లో గ్రోస్ ఐలెట్ వేదికగా ఆస్ట్రేలియాపై 67 పరుగులు బాదాడు. ఆ రోజుకు గేల్ వయసు 41 సంవత్సరాల 294 రోజులు. అలాగే అఫ్గానిస్థాన్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 అంతర్జాతీయ అర్ధ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగానూ మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓవర్జాయ్?తో సమంగా నిలిచాడు. ఈ ఇద్దరూ 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు.

# కల్కి నుంచి దీపికా పదుకొణె అవుట్



కల్కి' 2898 సినిమా సీక్వెల్ నుంచి ప్రముఖ నటి దీపికా పదుకొణెను తొలగిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. కల్కి ఫస్ట్ పార్ట్‌లో కీలక పాత్రలో నటించిన దీపికా రెండో భాగంలో నటించట్లేదని వైజయంతీ మూవీస్ గురువారం వెల్లడించింది. ఒక ప్రాజెక్ట్‌కు పూర్తి కమిట్‌మెంట్ అవసరమని కానీ దీపికాతో ఆ కమిట్‌మెంట్‌ను కొనసాగించలేకపోయామని నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే దీని వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం వైజయంతీ వెల్లడించలేదు. మరోవైపు తన రెమ్యునరేషన్ పెంచాలని రోజుకు కేవలం ఏడు గంటలే పనిచేస్తానని అలాగే తనతో వచ్చే 25 మంది టీమ్‌కు ఫైవ్ స్టార్ వసతులు కావాలని దీపికా డిమాండ్ చేసిందని కొన్ని వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై దీపికా పదుకొణె కానీ ఆమె బృందం కానీ ఇంతవరకు అధికారికంగా స్పందించలేదు. ఈ వివాదంపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చ నడుస్తుండగా.. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. నాగ్ అశ్విన్ కల్కి సినిమాలోని ఒక వీడియోని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. కృష్ణుడు అశ్వత్థామతో చెప్పిన 'కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు, నీ కర్మను నువ్వు అనుభవించాల్సిందే' అని చెప్పే డైలాగ్‌ను షేర్ చేశాడు. దీనికి 'జరిగిన దాన్ని మనం మార్చలేం, కానీ తర్వాత ఏం జరగాలో మనమే నిర్ణయించుకోవచ్చు' అని రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌ను నాగ్ అశ్విన్ దీపికాను ఉద్దేశించే పెట్టారని పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# కాంతార చాప్టర్-1 ముహూర్తం ఫిక్స్

కన్నడ నుంచి రాబోతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'కాంతార: చాప్టర్ 1' ఒకటి. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమాని హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. వరల్డ్‌వైడ్‌గా అక్టోబర్ 02 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12.45 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది.





# దమ్మురేపుతున్న శాన్వీ శ్రీవాస్తవ

ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఆమె తెలుగు సినిమాలకు పూర్తిగా దూరం అయ్యింది. ఇంతరభాషల్లో సినిమాలు చేస్తుంది. కానీ అక్కడ కూడా స్టార్ గా ఎదగలేకపోయింది. లవ్లీ సినిమా గుర్తుందా.? ఆది సాయి కుమార్ హీరోగా నటించిన ఈ సినిమాకు బీఏ జయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించింది శాన్వీ శ్రీవాస్తవ. తొలి సినిమాతోనే తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది. ఆతర్వాత ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ వచ్చాయి. సుశాంత్ అడ్డా, మంచు విష్ణు రౌడీ, మరోసారి ఆదితో ప్యార్ మే పడిపోయానే సినిమాల్లో నటించింది. కానీ అవేమి వర్కౌట్ కాలేదు. దాంతో కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కాస్త పర్లేదు అనిపించుకుంది. ఆ మధ్య అతడే శ్రీమన్నారాయణ డబ్బింగ్ మూవీతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ సమయంలో శాన్వీ మాట్లాడుతూ తెలుగులో అవకాశాలు రావడం లేదు అని కన్నీళ్లు పెట్టుకుంది. తనకు ఎందుకు ఛాన్స్ లు రాలేదో అర్ధం కావడం లేదు అని స్టేజ్ పైనే కన్నీళ్లు పెట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు కన్నడలోనే సినిమాలు చేస్తుంది. అక్కడ కూడా ప్రస్తుతం శాన్వీ శ్రీవాస్తవకు చెప్పుకోదగ్గ సినిమాలు రావడం లేదు. సోషల్ మీడియాతోనే ఈ చిన్నది కాలం గడిపేస్తుంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# రోబో శంకర్ మృతిపై కమల్ సంతాపం



కోలీవుడ్ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ హాస్యనటుడు రోబో శంకర్ (46) కన్నుమూసిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో తమిళ సినీ పరిశ్రమలో విషాదఛాయలు అలుముకున్నాయి. రోబో శంకర్ కమల్ హాసన్‌కి వీరాభిమాని. అయితే తన అభిమాని చనిపోయాడన్న వార్త తెలుసుకున్న నటుడు కమల్ హాసన్ సోషల్ మీడియా వేదికగా అతడికి నివాళులు అర్పించాడు. రోబో శంకర్.. నీ పేరులో ఉన్న రోబో ఒక ముద్దుపేరు మాత్రమే. నువ్వు నా తమ్ముడివి. నువ్వు లేని లోటు మమ్మల్ని బాధపెడుతున్నా నువ్వు మా నుంచి దూరంగా వెళ్ళిపోయావు. నీ పని పూర్తి చేసుకుని వెళ్ళిపోయావు, కానీ నా పని ఇంకా మిగిలి ఉంది. రేపటిని మాకోసం వదిలి వెళ్ళిపోయావు. కాబట్టి రేపు మనదే అంటూ కమల్ రాసుకోచ్చాడు. ఇక రోబో శంకర్ అంత్యక్రియలు శుక్రవారం చెన్నైలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య ప్రియాంక, కుమార్తె ఇంద్రజ ఉన్నారు.

# రికార్డులు సృష్టిస్తున్న మిరాయ్




యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ.112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు.

# కుర్రకారులకు హీటెక్కిస్తున్న అనుపమ పరమేశ్వరన్



**అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింపుల్‌గా కనిపిస్తూనే కుర్రకారు మనసుదోచేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు చుఢీదార్‌లో తన అంద చందాలతో మతి పోగొడుతుంది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి. బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. అందులో ఒకటి డిజాస్టర్ అయినా మరో మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ మరింత ఫామ్‌లోకి వచ్చిందనే చెప్పాలి. ప్రేమమ్ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయమైన చిన్నది అనుపమ పరమేశ్వరన్, ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరసగా ఆఫర్స్ అందుకుంటూ, టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా తన సత్తా చాటుతుంది. రీసెంట్‌గా పరదా మూవీతో తెలుగు అభిమానులను పలకరించింది ఈ బ్యూటీ కానీ ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. కానీ కిష్కిందపురి సినిమాతో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకొంది. ఈ అమ్మడు డీజే టిల్లు స్క్వేర్ మూవీతో మంచి ఫాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యారు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ బ్లాక్ బస్టర్స్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ చిన్నది తాజాగా చుఢీదార్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తూ నెట్టింట హల్ చల్ చేస్తుంది.**

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685